గ్రామాలలో సమస్యలు ప్రభుత్వానికి పట్టవా ..

- పులివర్తి సుధా రెడ్డి

విశాలాంధ్ర - పాకాల : గ్రామాలలో సమస్యలు ఈ బటన్ నొక్కుడు ప్రభుత్వానికి పట్టవా అంటూ చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం పాకాల మండలంలోని పెద్ద బయనపల్లి గ్రామపంచాయతీలో పులివర్తి సుధా రెడ్డి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బయనపల్లి, కందేరి ఇండ్లు, గొల్లవాని ఇండ్లు , దాసర్లపల్లి గ్రామాలలో ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గురించి ఆమె వారికి వివరించారు. గ్రామాల్లో ఏళ్ల తరబడి డ్రైనేజీ సమస్యలు ఉన్నా ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని అలాగే చిన్న చిన్న కారణాలతో పింఛన్లు తొలగించడం ఇంటి పట్టాలు మంజూరు చేయకపోవడం దారుణం అన్నారు. గడచిన నాలుగేళ్లలో నిత్యవసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయని సామాన్య , మధ్య తరగతి ప్రజలు బతకలేని పరిస్థితి ఉన్నదని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీని ఓడించి వారికి తగిన గుణపాఠం నేర్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నాగరాజు నాయుడు , ప్రధాన కార్యదర్శి పల్గుణ కుమార్ నాయకులు ఆ ముదపాకుల శ్రీహరి నాయుడు, వివి చౌదరి, ప్రసాద్ రావు, దేవరాజులు, ఉమాపతి, కిరణ్ ,మోహన్ ,సావిత్రి , గౌతమి తదితరులు పాల్గొన్నారు.

నన్ను నమ్మండి... ఒక్క అవకాశం...

నేనేంటో నిరుపించుకుంటా...!! - జీవో నెంబర్ 1 రద్దుపై హర్షం...

27వ రోజు "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" కార్యక్రమంలో పులివర్తి నాని

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : నన్ను నమ్మండి.. ఒక్క అవకాశం ఇస్తే చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని పేర్కొన్నారు. తిరుపతి రూరల్ మండలం, సి మల్లవరం పంచాయతీలో సత్తారుబైలు గ్రామంలో, జరిగిన "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" 27వ రోజు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు పులివర్తి నానికి బ్రహ్మరథం పట్టారు.నాని సమస్యలు సేకరిస్తూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు.ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని పులివర్తి నాని వ్యాఖ్యానించారు.చంద్రగిరిలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను,దౌర్జన్యాలకు, గూండాగిరిని,అవినీతిని ప్రజలంతా గుర్తించాలన్నారు.నియోజకవర్గ ప్రజల భవిష్యత్ కోసం తనను నమ్మాలని.. తనపై నమ్మకం ఉంచితే పోరాడేందుకు తాను సిద్ధమని ఆయన పిలుపునిచ్చారు.రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేశారని మండిపడ్డారు.వైసీపీ అధికారం చేపట్టిన ఈ నాలుగేళ్లలో దాదాపు రూ.5 లక్షల కోట్ల అప్పు చేశారని మండిపడ్డారు. అసలు ఈ 5 లక్షల కోట్లలో లక్ష కోట్లను మౌలిక సదుపాయాలకు ఖర్చు చేసి ఉంటే ఎంతో మందికి ఉపాధి లభించేదని అన్నారు.నాలుగున్నర లక్షల ఉద్యోగాలు ఇస్తామని గతంలో చెప్పిన వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు జాబ్ లెస్ క్యాలెండర్ ఇచ్చారని మండిపడ్డారు. తిరిగి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి పీఠంలో కూర్చొబెట్టి సగర్వంగా తలెత్తుకొని తిరుగుదామన్నారు.కొళాయిల కనెక్షన్స్ కోసం అక్రమ వసూళ్లు...తిరుపతి రూరల్ మండలం లోని సి.మల్లవరం పంచాయితీ, సాయి లక్ష్మి, సాయి సుధ లేఅవుట్ లలో తాగునీరు కనెక్షన్ కోసం అక్రమ వసూళ్లు చేస్తున్నారని గ్రామస్తులు పులివర్తి నాని దృష్టికి తీసుకువచ్చారు. పంచాయితీ సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.జీవో నెంబర్ 1 రద్దుపై హర్షం...వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 1ని హైకోర్టు కొట్టివేయడంపై పులివర్తి నాని హర్షం వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ షోలు, బహిరంగ సభలను కట్టడి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఈ జీవోని తీసుకొచ్చిందన్నారు.బ్రిటీష్ కాలంనాటి చట్టాలను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయాలనుకోవడం సిగ్గు చేటన్నారు. వైసీపీ లాంటి రాక్షస పాలన వస్తుందని ఆనాడే ఊహించిన మేధావులు.. భారత రాజ్యాంగంలో పౌరుల ప్రాథమిక హక్కులకు రక్షణ కల్పించేలా చట్టాలు రూపొందించారన్నారు.ఈ కార్యక్రమంలో అశోక్, మనోహర్ చౌదరి, రవిచంద్రనాయుడు, ప్రకాష్ నాయుడు, పృథ్వి, సత్తార్ బైలు గ్రామ కమిటీ అధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడు, మునిరత్నం రెడ్డి, మునిరత్నం నాయుడు,గోపి, మురళీ, వేంకటముని, వెంకట సుబ్బా నాయుడు, వెంకటాద్రి , ఎస్ బాబు, శరత్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

తాగు నీటితో పాటు రోగాలు కూడా సరఫరా

ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు



విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండల కేంద్రం త్రాగు నీరు సరఫరా తో పాటు రోగాలను కూడా ఉచితం గా సరఫరా చేస్తున్నారు. పంజాని గ్రామనికి త్రాగునీటి ట్యాంకు నుండి గ్రామాలకు సరఫరా చేసే పైపు లైను వ్యర్థాలతో నిండి మురికి చేరి దుర్వాసన వెదజల్లుతుంది. అయినా ఇవేమీ పట్టనట్టు త్రాగునీరు సరఫరా చేస్తున్నారు. ఈ నీరు త్రాగిన గ్రామస్తులు రోగాల బారిన పడుతున్నారు. అసలే రోజుకో కొత్త రకం జబ్బులతో సతమతమవుతున్న ప్రజలు ఈ మురుగు నీరు త్రాగి మరింత అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ట్యాంకులను కూడా శుభ్రపరచడం లేదని దీనితో పైపులైన్లలో సైతం మురుగుతో నిండుకుని నీరు వస్తున్నదని ఈ విషయంపై పలుమార్లు పంచాయతీ అధికారులకు సర్పంచుకు తెలియజేసిన ఫలితం లేదని కావున ఉన్నతాధికారులు దీనిపై చర్య తీసుకుని మురుగుని తొలగించి త్రాగునీరు సరఫరా చేయవలసినదిగా గ్రామస్తులు కోరుచున్నారు.

టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ తాతయ్య గుంట గంగమ్మ వారోత్సవాలు

- జేఈవో సదా భార్గవి

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయ విశిష్టతను దేశవ్యాప్తంగా తెలియజేయడం కోసం టీటీడీ ఆధ్వర్యంలో వచ్చే ఏడాది నుంచి గంగమ్మ జాతర వారోత్సవాలు నిర్వహిస్తామని జేఈవో సదా భార్గవి తెలిపారు.శ్వేతలో తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతర విశిష్టతపై ఉద్యోగులకు శుక్రవారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జేఈవో మాట్లాడుతూ, గంగమ్మ జాతర వారోత్సవాలను మహతి కళాక్షేత్రంలో నిర్వహిస్తామన్నారు. తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి ఆలయ విశిష్టతను దేశ వ్యాప్తంగా తెలియజేయడం కోసం ఎంతో కృషి చేస్తున్నారని ఆమె చెప్పారు. గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటింప చేయడానికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. టీటీడీ సహకారంతో ఆలయాన్ని నిర్మించడానికి ఎమ్మెల్యే చేసిన ప్రయత్నానికి చైర్మన్ శ్రీ వై వి సుబ్బారెడ్డి బోర్డు సభ్యులు శ్రీ పోకల అశోక్ కుమార్ సహా అందరూ సహకరించారని చెప్పారు. హిందూ సంప్రదాయాలు ఆచారాలు మరుగున పడకుండా ఇలాంటి జాతరలు ఉపయోగ పడతాయని శ్రీమతి సదా భార్గవి అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సనాతన హిందూ ధర్మం, ఆచార, సంప్రదాయాల గురించి తెలియజేయాలన్నారు. తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ అమ్మవారు మహిళల రక్షణ కోసం ఉద్భవించారని జేఈవో వివరించారు.తిరుపతి గంగ జాతరను దక్షిణ భారత పండుగగా కూడా గుర్తించే రోజు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి చెల్లిగా భావిస్తున్న శ్రీ తాతయ్య గుంట గంగమ్మ కు టీటీడీ ప్రతి ఏటా సారె పంపడం ఆనవాయితీగా పాటిస్తోందని చెప్పారు. గ్రామదేవతల వ్యవస్థ గురించి తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందన్నారు. టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ పోకల అశోక్ కుమార్ మాట్లాడుతూ, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి చెల్లెలు శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయాన్ని పునర్నిర్మాణం చేసి జాతరను రాష్ట్ర పండుగ చేయడానికి తిరుపతి శాసనసభ్యులు శ్రీ కరుణాకర్ రెడ్డి ఎంతో కృషి చేశారని చెప్పారు. తక్కువ సమయంలోనే ఆలయాన్ని పునర్నిర్మింపజేసి అద్భుతంగా జాతర చేయిస్తున్నారని అభినందించారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య మధురాంతకం నరేంద్ర మాట్లాడుతూ, వందేళ్ళ నుండి ఇప్పటి వరకు జరిగిన తిరుపతి అభివృద్ధి గురించి వివరించారు. విదేశాల్లోనూ గ్రామ దేవతలు ఉన్నారని అన్నారు. యోగి వేమన యూనివర్సిటీ తెలుగు విభాగాధిపతి ఆచార్య ఈశ్వర్ రెడ్డి గ్రామదేవతలు- ఆవిర్భావ వికాసాలు అనే అంశంపై ప్రసంగించారు. శ్రీ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం జానపద విజ్ఞాన శాఖాధిపతి ఆచార్య భక్త వత్సల రెడ్డి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతర- సామాజిక, సాంస్కృతిక నేపథ్యం గురించివిపులంగా వివరించారు. టీటీడీ మ్యూజియం ప్రత్యేకాధికారి ఆచార్య కృష్ణారెడ్డి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతర చరిత్ర గురించి తెలియజేశారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ ఆచార్య నల్లన్న గంగమ్మ పూజా పద్ధతుల గురించి తెలియజేశారు. తెలుగు అకాడమీ మాజీ డైరెక్టర్ ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి గంగమ్మ జాతరలో వేషాలసంస్కృతి- ప్రదర్శన గురించి వివరించారు.శ్వేత డైరెక్టర్ శ్రీమతి ప్రశాంతి నేతృత్వంలో జరిగిన వర్క్ షాప్ లో ఎస్వీ యూనివర్సిటీ ఓరియంటల్ విభాగం ఆచార్యులు శ్రీ వెంకటేశ్వర్లు, పలువురు టీటీడీ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులను

వైద్య ఆరోగ్యశాఖ పారామీటర్ల లక్ష్యాలలో మెరుగైన ఫలితాలు ఉండాలి

- వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సక్రమంగా పేదలకు వైద్య సేవలు అంకితభావంతో అందించాలి

- విధులలో నిర్లక్ష్యం వహిస్తే వైద్య ఆరోగ్య శాఖ మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులపై చర్యలు తప్పవు: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి,: ఏఎన్ఎం డిశ్చార్జ్ ఫీడ్బ్యాక్, ఎన్సీడీ సీడీ సర్వే, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలు, కంటి వెలుగు, అనీమియా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డి వైద్యశాఖ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ పనితీరుపై డిప్యూటీ డిఎంహెచ్వోలు, మెడికల్ ఆఫీసర్లు, అర్బన్ పిహెచ్సిల డాక్టర్లు, ప్రోగ్రామ్ అధికారులు, ఐసిడిఎస్ సిడిపిఓలు, సూపర్వైజర్లతో సమీక్ష చేస్తూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని తప్పనిసరిగా క్రమశిక్షణ చర్యలు ఉంటాయని ప్రజాసేవ కొరకే మనం ఉన్నామని గుర్తుంచుకొని అంకితభావంతో పనిచేయాలని హితవు పలికారు.శుక్రవారం నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా ఏఎన్ఎం డిశ్చార్జ్ ఫీడ్బ్యాక్ బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా సకాలంలో పనిచేసే విధంగా పనితీరులో చాలా మెరుగుపడాలని దీనిని వైద్యాధికారులు, డిప్యూటీ డిఎంహెచ్ఓ నిరంతర పర్యవేక్షణ చేస్తూ మెడికల్ పారామీటర్లలో వెనుకబాటు తనం లేకుండా పనిచేయాలని సూచించారు.ఎన్ సి డి, సి డి సర్వే లో భాగంగా జిల్లాలోని ప్రజలకు అందరికీ ఈ సర్వే చేపట్టాల్సిన ఆవశ్యకత ఉన్నదని గుర్తించి మిగిలిన వారికి సర్వే చేసి అందులో జబ్బులు గుర్తించిన వారికి బిపి, షుగర్ తదితర జబ్బులకు తప్పనిసరిగా డాక్టర్లు చెక్ అప్ చేసి మందులు అందించి ఫాలో అప్ ఉండాలని, దీనిని సీరియస్ గా తీసుకొని వైద్య అధికారులు పూర్తి పర్యవేక్షణతో పనిచేయాలని, లేనిచో క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ విధానంలో ఇద్దరు పిహెచ్సి డాక్టర్లు ఉన్నా కూడా ఓపి తగినంత చేయడం లేదని, దీనిపై దృష్టి సారించి జిల్లాలోని నలభై 104 వాహనాలు 85 పీహెచ్సీ పరిధిలో పరీక్షలు నిర్వహించే తేదీలు ముందుగానే తెలిపి ఉదయం ఓపి నిర్వహించి మధ్యాహ్నాం మంచానికే పరిమితమైన రోగులకు, ఆరోగ్యశ్రీ సర్జరీలు చేసుకున్న వారికి గృహ సందర్శనతో ఫాలోఅప్ మందులు అందించాలని సూచించారు.డిప్యూటీ డిఎంహెచ్వోలు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని, విలేజ్ హెల్త్ క్లినిక్లను మ్యాపింగ్ చేయడం ద్వారా అనీమియా పర్యవేక్షణ చేసి వారికి చికిత్స అందజేయడం వంటివి బాధ్యతాయుతంగా చూడాలని సూచించారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టే విధంగా ప్రణాళికలు తయారు చేసుకొని డాక్టర్లతో స్క్రీనింగ్ నిర్వహించాలని తెలిపారు. సర్జరీల నిర్వహణకు సంబంధించిన వివరాలు ఆన్లైన్లో సక్రమంగా ఎక్కించడం లేదని ఆరోగ్య శ్రీ హాస్పిటల్ లో, ప్రభుత్వ ఆసుపత్రులలో చేస్తున్న సర్జరీల వివరాలతో ఆన్లైన్ ఎంట్రీ పక్కాగా నమోదు కావాలని వైద్య ఆరోగ్యశాఖ పారామీటర్లలో అన్నింటిలో వచ్చేవారం నిర్వహించే సమావేశంలోపు పురోగతి చూయించాలని లేదంటే సదరు వైద్యాధికారి పై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.మహిళా శిశు సంక్షేమ శాఖ ను సమీక్షిస్తూ అంగన్వాడీ ద్వారా ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు అందజేస్తున్న సేవలు, గర్భిణీలకు అందజేస్తున్న వై ఎస్ ఆర్ సంపూర్ణ పోషణ తదితర అంశాలు పక్కాగా అమలు కావాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు. సిడిపివోలు సూపర్వైజర్లు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు పనితీరు మార్చుకొని మెరుగైన సేవలు ప్రజలకు అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గుర్తు చేశారు. పనితీరు మెరుగుపడకపోతే సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ శ్రీహరి, ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ రాజశేఖర్, జిల్లా టీబి కంట్రోల్ అధికారిని అరుణ సులోచన దేవి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జయలక్ష్మి, వైద్యాధికారులు సిడిపివోలు సూపర్వైజర్లు తదితరులు హాజరయ్యారు

తప్పులు బయటపడతాయనే జీ.ఓ.నెం.1 జారీ

మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటినుండి ముఖ్యమంత్రి జగన్ నియంతలా వ్యవహరిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్నారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని 30వ వార్డులో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని టీడీపీ నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ షోలు, సభలతో పెంచిన పన్నులు, చార్జీలు, దోపిడీలు, మోసాలు, బయటపడతాయని భయంతో జీఓ ఆర్టీ01ను జగన్ మోహన్ రెడ్డి తీసుకువచ్చారన్నారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్, డ్రగ్స్ రెడ్ శాండిల్ లో లక్షల కోట్లు కొల్లగొడుతున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డి వారి తల్లి, చెల్లి తండ్రిల పాదయాత్రలకు చంద్రబాబు ప్రభుత్వం భద్రత కల్పించిందని గుర్తు చేశారు. జగన్ రెడ్డి పాదయాత్రలో 8 మంది చనిపోయిన వారి పాదయాత్రలను చంద్రబాబు నిలుపుదల చేస్తూ అక్రమ జీఓలను జారీ చేయలేదన్నారు.సభలు, ర్యాలీలు పెట్టకూడదంటూ జీఓ ఇచ్చిన వెంటనే రాజమండ్రిలో పెద్ద ఎత్తున ర్యాలీలో సభలు ఏర్పాటు చేయడం నియంత విధానానికి నిలువుటద్దమన్నారు. జగన్ మోహన్ రెడ్డి తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా రోడ్లపై రోడ్ షోలు, బహిరంగ సభలు, పాదయాత్రలు చేసే ముఖ్యమంత్రి అయ్యారని గుర్తు చేశారు. అప్పట్లో కాలంలోను వైయస్సార్ కు భద్రత కల్పించి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తన ఉదాసీనతను చాటుకుందన్నారు.జగన్ మెహన్ రెడ్డి సభలో పాదయాత్రకు టిడిపి ప్రభుత్వం అనుమతి ఇవ్వకుంటే జగన్ రెడ్డి ఇంట్లో నుంచి కాలు బయటపెట్టేవారా అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి తన పాలనలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి పాతర వేసి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రతిపక్షాలపై నిర్బంధాలు, అరెస్టులు, అక్రమ కేసులు, పాదయాత్రలు, ర్యాలీలపై నిషేధం విధిస్తూ నియంతలా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు.ఈ విషయాలన్నీ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలు అంతిమ తీర్పు ఇస్తారని, నియంత పాలకులను ఇంటికి పంపుతాం న్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ బిల్లు చెంచురామయ్య, యూనిట్ ఇంచార్జ్ లు అబ్దుల్ రహీం, ఇశ్రాయల్ కుమార్, ముమ్మడి వెంకటేశ్వర్లు, వార్డ్ అధ్యక్షులు కేశవులు, బూత్ ఇంచార్జి షణ్ముగం స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిబీఎస్సి పదవతరగతి ఫలితాల్లో ఎల్ఏపీ విజయ దుందు



విశాలాంధ్ర - గూడూరు : సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాలలో గూడూరు పట్టణ సమీపంలోని శారదానగర్ లో ఏర్పాటై ఉన్న ఎల్ఏపీ ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. శుక్రవారం సీబీఎస్ఈ ఫలితాలు వెలువడ్డాయి. ఎల్ఏపీ స్కూల్ తరపున పరీక్షకు హాజరైన 77 మంది విద్యార్థుల్లో 30 మంది 500 మార్కులకు పైగా సాధించారు. విద్యార్థులందరూ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులు కావడంతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులు కావడం సంతోషంగా ఉందన్నారు. అక్షయ్ కార్తీక్ అనే విద్యార్థి 585 మార్కులతో పాఠశాల టాపర్ గా నిలిచారన్నారు. ప్రియాంక 576, హన్సిక 574 మార్కులతో తరువాతి స్థానాల్లో నిలిచారన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బాబి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సాయం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని 7వ వార్డు అశోక్ నగర్ లో ఆత్మకూరు బాబి అనారోగ్యంతో చనిపోయారు. శుక్రవారం బాబి కుటుంబానికి, మాజీ శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆ మొత్తాన్ని బాబి కుటుంబ సభ్యులకు వార్డు అధ్యక్షులు తూపిలి శ్రీనివాసులు, పార్టీ కార్యాలయం ఇంచార్జ్ పరిమళ రాజేష్ అందించారు. వారి వెంట టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలు అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు స్త్రీశిశుసంక్షేమ శాఖ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న పలు అంగన్వాడీ పోస్టుల భర్తీకి అర్హుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు స్థానిక ఐసిడిఎస్ అధికారిని దేవ కుమారి చెప్పారు.ఈ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ కార్యకర్తలకు సంబంధించి సత్యవేడు పట్టణంలోని యానాది కాలనీ అంగన్వాడీ కేంద్రం(ఎస్టి) కేటగిరికి,బుచ్చినాయుడు కండ్రిగ మండలం కాంపాలెం దళితవాడ అంగన్వాడి కేంద్రం(ఎస్సీ) కాటూరు అంగన్వాడి కేంద్రం(ఓపెన్ కేటగిరి) కి రిజర్వ్ చేశారు.అలాగే అంగన్వాడి హెల్పర్లకు సంబంధించి సత్యవేడు మండలం ఆర్ సి పురం అంగన్వాడీ కేంద్రం కేంద్రం(ఓపెన్ కేటగిరి),రాసపాల్యం అంగన్వాడి కేంద్రం(బిసి బి),వరదయ్యపాలెం మండలంలో లక్ష్మీపురం టు అంగనవాడి కేంద్రం(ఓపెన్ కేటగిరి), కదూరు(ఎస్సీ),కురింజలం(బిసి బి), ఆర్ఆర్ పాల్యం అంగన్వాడి కేంద్రం(ఎస్టి) గూడవారిపాలెం(ఓపెన్ కేటగిరి), వరదయ్యపాలెం దళితవాడ(ఎస్సీ) కారిపాకం వన్ అంగన్వాడి కేంద్రం(బిసి బి) నాగానందాపురం(ఎస్సీ) బుచ్చినాయుడు కండ్రిక మండలం కాటూరు అంగన్వాడి కేంద్రం(ఓపెన్ కేటగిరి),ఆదిరెడ్డి కండ్రికి అంగన్వాడి కేంద్రం(ఓపెన్ క్యాటగిరికి) రిజర్వ్ చేసినట్టు ఆమె వివరించారు.ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేవారు పదవ తరగతి ఉత్తీర్ణులు కావడంతో పాటు వివాహమై స్థానికులుగా ఉండాలన్నారు.2023 జూలై 1వ తేదీ నాటికి వయసు 21 సంవత్సరాలు నుంచి 35 సంవత్సరాల లోపు ఉండాలి అన్నారు. అర్హులైన వారు దరఖాస్తుల కోసం సత్యవేడు ఐసిడిఎస్ కార్యాలయం పనివేళలో వచ్చి తీసుకోవచ్చును అన్నారు. మే 12వ తేదీ నుంచి 20 తేది లోపల దరఖాస్తులు చేసుకోవడానికి తుది గడువు అన్నారు.

శ్రీ తాతయ్యగుంట గంగమ్మకు సారే సమర్పించిన మేయర్ డాక్టర్ శిరీష

కుటుంబ సభ్యులతో కలిసి మొక్కులు తీర్చుకున్న శిరీష

అంగరంగ వైభవంగా గంగమ్మ తల్లికి సారె సమర్పణ

విశాలాంధ్ర-తిరుపతి : శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను రాష్ట్ర పండగగా గుర్తింపు తీసుకుని వచ్చిన తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, అత్యంత వైభవంగా జాతర ఉత్సవాలుతిరుపతిలోని శ్రీ తాతయ్యగుంట గంగమ్మకు శుక్రవారం ఉదయం మేయర్ డాక్టర్ శిరీష కుటుంబ సభ్యులతో సారె సమర్పించారు. స్థానిక పెద్దకాపు లేఅవుట్ లోని తన నివాసం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి, కుటుంబ సభ్యులు, నగరపాలక ఉపమేయర్లు, కార్పొరేటర్లు, బంధువులు, అభిమానులతో కలిసి ఊరేగింపుగా బయలుదేరారు. కోలాటాలు, డప్పులు, సప్పరాలు సన్నాయి వాయిద్యాల మధ్య, భక్తులు విచిత్ర వేషధారణలతో, కుటుంబ సభ్యులు ఆలయ ప్రదక్షిణ గా వెళ్లి గర్భాలయంలో అమ్మవారికి శేష వస్త్రాలు, పసుపు కుంకుమలతో కూడిన గంగమ్మకు పట్టువస్త్రాలతో సారెను సమర్పిం చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆశీర్వాదాలు అందజేశారు. గంగమ్మ ఆలయ పాలకమండలి చైర్మన్ కట్ట గోపి యాదవ్, ఈవో, అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా మేయర్ మీడియాతో మాట్లాడుతూ మే 9వ తేదీన చాటింపు మొదలైన గంగమ్మ జాతర17వ తేదీ బుధవారం వరకు జరుగనున్న విషయం తెలిసిందే. తిరుపతి గంగజాతర విశ్వమంతా వ్యాపించిన తిరుపతి గంగమ్మ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని తెలిపారు. తిరుపతి శాసనసభ్యులు శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి అంగరంగ వైభ వంగా గంగమ్మ జాతర ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను రాష్ట్ర పండగ గుర్తిస్తూ, ఇకనుంచి అధికారకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలియజేశారు. తిరుపతి గంగమ్మ జాతర కు 1400 సంవత్సరాల చరిత్ర ఉందని పెద్దలు అందరూ తెలిపారు అని తెలియజేశారు. గంగమ్మ తల్లి సాక్షాత్తు శ్రీ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామికి సోదరి అని తెలిపారు. ప్రతి ఒక్కరు జాతరలో పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తిరుపతి శాసనసభ్యులు శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి దంపతులు, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, నగరపాలక మేయర్ డాక్టర్ శిరీష దంపతులు డాక్టర్ మునిశేఖర్, కమిషనర్ హరిత, కుటుంబ సభ్యులు తులసి,సురేష్, ఉప మేయర్లు భూమన అభినయ్, ముద్ర నారాయణ, కార్పొరేటర్లు, నగరపాలక అధికారులు అదనపు కమిషనర్ సునీత,ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి,యస్.ఈ. మోహన్, హెల్త్ ఆఫీసర్ హరికృష్ణ, మున్సిపల్ ఇంజనీర్లు, ఆర్.ఓ.వర్మ, వివిధ హాస్పిటల్ డాక్టర్లు, గంగమ్మ ఆలయ పాలకమండలి అధ్యక్షులు కట్టా గోపి యాదవ్, ఈవో మునికృష్ణ, వైయస్సార్ సిపి నాయకులు దొడ్డ రెడ్డి సిద్ధారెడ్డి, ప్రతాప్ రెడ్డి, భారీ ఎత్తున నగర ప్రజలు పాల్గొన్నారు.

సుదర్శన సహిత శ్రీ లక్ష్మి మహా యజ్ఞంలో పాల్గొన్న కాణిపాకం ఈవో, అర్చకులు



విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్ర ప్రదేశ్ దేవదాయ ధర్మదాయ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన అష్టోత్తర శత కు0డాత్మక (108) చండి,రుద్ర, రాజ శ్యామల, సుదర్శన, సహిత శ్రీ లక్ష్మి మహా యజ్ఞంలో స్వ యంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం ఈవో వెంకటేశు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు. అనంతరం దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి వర్యులు కొట్టు సత్యనారాయణ మరియు కమి షనర్ సత్యనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిశారు. స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి ప్రచారం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మహా అంగప్రదక్షిణ భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు

- డయల్ యువర్ టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి

విశాలాంధ్ర - తిరుమల : శ్రీవారి ఆలయ మాడవీధుల్లో మహా అంగప్రదక్షిణ చేసే భక్తులకు ఇబ్బందులు లేకుండా రాత్రివేళ పుష్కరిణిని తెరిచి ఉంచుతామని, తిరుమలనంబి ఆలయం వద్ద గేటు తీసి ఉంచి సెక్యూరిటి గార్డును ఏర్పాటు చేస్తామని టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. డయల్ యువర్ ఈవో కార్యక్రమం శుక్రవారం తిరుమల అన్నమయ్య భవనంలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకుఈవోసమాధానాలు ఇచ్చారు. ఖమ్మం - ప్రసాదరావు, శంకర్రావు - హైదరాబాద్, వాణి - చిత్తూరు.ప్రశ్న : ఆన్లైన్లో దర్శన టికెట్లు, గదుల బుకింగ్ కోసం ప్రయత్నిస్తుంటే కావడం లేదు. వృద్ధులను, వికలాంగులను వేరువేరుగా దర్శనానికి పంపండి.ఈవోఎక్కువమంది భక్తులు ప్రయత్నిస్తుంటారు కాబట్టి అలా జరుగుతుంటుంది. మళ్ళీ ప్రయత్నించండి. నడవలేని వికలాంగులను బయోమెట్రిక్ ద్వారా కూడా పంపుతున్నాం.గోపిచారి - గుంటూరు ప్రశ్న : టిటిడి వెబ్సైట్, మొబైల్ యాప్ చాలా బాగున్నాయి. శ్రీవారి సేవకు ఆన్లైన్లో నమోదు చేసుకోవడానికి ప్రొఫైల్ ఫెయిల్ అని వస్తోంది. దీన్ని సరిచేయండి. ఈవో : మీకు ఫోన్ చేసి వివరాలు తెలియ చేస్తాం. అపర్ణ - అనంతపురం ప్రశ్న : అంగప్రదక్షిణ టోకెన్లు ఆన్ లైన్ లో 2 మాత్రమే బుక్ అవుతున్నాయి. వాటిని 4కు పెంచండి.ఈవో : ఒక భక్తుడు అంగప్రదక్షిణ టోకెన్లు ఆన్లైన్లో రెండు మాత్రమే బుక్ చేసుకునే అవకాశం ఉంది. ఈ టోకెన్లు పొందలేని భక్తులు ఇతర విధానాల్లో దర్శనం చేసుకోవచ్చు. ప్రతినెలా 18 నుంచి 20వ తేదీ వరకు ఆర్జిత సేవల లక్కీ డిప్ కోసం నమోదు చేసుకోవచ్చు. 20 నుంచి 22వ తేదీ వరకు డిప్ లో టికెట్లు పొందిన వాళ్లు సొమ్ము చెల్లించి వాటిని ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. ఇతర ఆర్జిత సేవా టికెట్లు 21వ తేదీన విడుదల చేస్తారు. శ్రీవాణి, అంగ ప్రదక్షిణం, వృద్ధులు, దివ్యాంగుల దర్శన టికెట్లు 23వ తేదీన విడుదలవుతాయి. అదేవిధంగా రూ.300/- దర్శన టికెట్ల కోటాను 24న, గదుల కోటాను 25న విడుదల చేయడం జరుగుతుంది. భక్తులు ఈ విషయాన్ని గమనించి దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.వేణు - తిరుపతి, లక్ష్మీనారాయణ - హైదరాబాద్.ప్రశ్న : మరుగుదొడ్ల వద్ద పరిశుభ్రత సరిగా లేదు. నందకంలో కళ్యాణకట్ట వద్ద శుభ్రత సరిగా లేదు.ఈవో : పారిశుద్ధ్య కార్మికులు విధులు బహిష్కరించడంతో సమస్య తలెత్తింది. వెంటనే ప్రత్యామ్నాయ సిబ్బందిని ఏర్పాటు చేసి చక్కగా పారిశుధ్యాన్ని నిర్వహిస్తున్నాం.

రేషన్ డీలర్ నయా మోసం నిద్రావస్థలో సివిల్ సప్లై అధికారులు

లంచాల మత్తు లో సచివాలయం సిబ్బంది

అధికారుల అండదడలతో పేట్రేగి పోతున్న రేషన్ మాఫియా

జిల్లాస్థాయి ఉన్నతాధికారులచే విచారణ జరపాలని గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు





విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలోని చెంబడి పాలెం రేషన్ డీలర్ ఎన్నో సంవత్సరాల నుంచి చెంబడిపాలెం మరియు ఎగువ చావాలి గ్రామ ప్రజలను మోసం చేస్తూ రేషన్ లో వచ్చిన సరుకులను బయట అమ్ముకుంటూ రేషన్ బియ్యం ను ప్రజలకు తగ్గించి ఇస్తూ మిగతా రేషన్ బియ్యం ను బయట వ్యాపారస్తులకు అమ్ముకుంటూ కొన్ని సంవత్సరాలుగా అడిగే వారే లేరన్నట్లుగా రాజకీయ అధికార పలుకబడితో పబ్బం గడుపుకుంటూ ఉన్నాడు. ఎన్నో సంవత్సరాల నుంచి చెంబడిపాలెం గ్రామం రేషన్ డీలర్ ప్రభుత్వం నుంచి వచ్చే రేషన్ బియ్యం ను సరుకులను అక్రమంగా ఆ రేషన్ డీలర్ పరిధిలో ఉన్న గ్రామ ప్రజలను మోసం చేస్తూ బయట ఎక్కువ ధరకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటూ ఉన్నాడు మండల స్థాయి అధికారులు గానీ జిల్లాస్థాయి అధికారులు కానీ కనీసం ఒక్కసారి కూడా గ్రామ ప్రజలను రేషన్ షాప్ వివరాలు గురించి అడిగి తెలుసుకున్న పాపాన పోలేదు ఏ అధికారి కూడా ఎంక్వైరీ చేసిన పాపం లేదు. దీన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు ఏ స్థాయిలో మండల అధికారులు రేషన్ డీలర్ దగ్గర లంచాలకు పాల్పడుతున్నారో చెంబడిపాలెం ఎగువ చావాలి గ్రామ ప్రజలు మా కార్డుకు ఎన్ని కేజీల బియ్యం వస్తున్నాయి అని అడిగితే చాలు వారిపై దౌర్జన్యానికి పాల్పడుతూ మేము ఇచ్చినంత వరకు రేషన్ బియ్యం కానీ సరుకులు కానీ తీసుకుని వెళ్లాలి కాదని ఎవరైనా తిరిగి మాట్లాడితే ప్రభుత్వం నుంచి వచ్చే రేషన్ కానీ సరుకులు కానీ ఏమీ మీకు ఇవ్వమని బెదిరింపులకు పాల్పడుతున్నారు . చెంబడిపాలెం గ్రామంలోని రేషన్ డీలర్ గత రెండు రోజుల నుంచి ఎగువ చావాలి మరియు చంబడి పాలెం గ్రామ ప్రజలకు రేషన్ బియ్యం వేస్తూ ఉండగా ఈ రోజున అనగా మే 12వ తేదీ 2023 నా రేషన్ డీలర్ ఈ రెండు గ్రామాల ప్రజలకు రేషన్ వేస్తూ ఉండగా రేషన్ వేయించుకొని బయటకు వచ్చిన కొంతమంది గ్రామస్తులు ఆ రేషన్ బియ్యం ను కాటా పెట్టగా(వెయిట్ చెక్ చేయగా) ఒక రేషన్ కార్డులో ఇద్దరు కుటుంబ సభ్యులు ఉన్నప్పుడు వాళ్లకి ప్రభుత్వం నుంచి 10 కేజీల రేషన్ బియ్యం అందించవలసిన రేషన్ డీలర్8.500 కేజీల నుంచి తొమ్మిది కేజీల వరకు రేషన్ బియ్యం వేస్తూ ఉన్నారు అదేవిధంగా 15 కేజీలు వేయవలసిన రేషన్ కార్డుకు 12 కేజీలు వేయటం 20 కేజీలు వేయాల్సిన రేషన్ కార్డుకు18 కేజీలు వేయటం అదేవిధంగా 30 కేజీలు వేయాల్సిన రేషన్ కార్డుకు 25 కేజీలు మాత్రమే వేయటం హాస్యాస్పదం ఇదే విధంగా ఎన్నో సంవత్సరాల నుంచి ఎగు చావాలి చెంబడిపాలెం గ్రామ ప్రజలను మోసం చేసి రేషన్ డీలర్ పబ్బం గడుపుకుంటూ ఉన్నాడు మిగిలిన రేషన్ బియ్యం మొత్తాన్ని గోతాల తో సహా బయట వ్యక్తులకు ఎక్కువ మొత్తానికి అమ్ముతూ ఉన్నాడు. చావాలి పంచాయతీలోని ఎగువచావలి గ్రామం చెంబడిపాలెం గ్రామం నందు సుమారు 600 రేషన్ కార్డులు ఉండగా తగ్గించి వేసి మొత్తం 1200 కేజీలు రేషన్ బియ్యం అక్రమంగా దోచుకుని అధిక రేటుకు బయట వ్యక్తులకు అమ్ముకోవడం ఈ రేషన్ డీలర్ నిరంతరం చేసే మోసం ఇదిలా ఉండగా మండల స్థాయి అధికారులు నిద్రలో నుంచి బయటకు రాకపోవడం అత్యంత ఆశ్చర్యకరం రేషన్ బియ్యం వేయటానికి ముందు తంబ్ వేయటానికి మాత్రమే పరిమితమైన చావాలి పంచాయతీ వీఆర్వో , తరువాత నాకెం సంబంధం అన్నట్లుగా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న వీఆర్వో ఇకనైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు రేషన్ డీలర్లను వారి రేషన్ డీలర్ షిప్ ను తొలగించాలని గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు .

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలి

- అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు జిల్లా కేంద్రమైన చిత్తూరు కట్టమంచి రోడ్డు నుండి సాంబయ్య కండిగ వరకు రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని కోరుతూ బహుజనల ఐక్యవేదిక అధ్యక్షులు రంగా రమణారావు ఆధ్వర్యంలో కట్టమంచి దళితవాడలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి దళిత నాయకులు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా బహుజనల ఐక్యవేదిక అధ్యక్షులు రంగా రమణా రావు, దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. నాగరాజు లు మాట్లాడుతూ సుమారు గత 15 సంవత్సరాలుగా కట్టమంచి నుండి సాంబయ్య కండిగ వరకు వెళ్లే రహదారిలో పెద్ద పెద్ద వాహనాలు, కంటైనర్లు, ట్యాం కులు, గ్రనేట్టు లారీలు వెళ్లి రోడ్లు పాడై గుంతలు గుంతలుగా ఏర్పడడంతో వర్షం వచ్చినప్పుడల్లా పాడైన గుంతల్లో నీళ్ల నిలువ తో రోడ్డు గుంతలు తెలియకుండా సామాన్య ప్రజలు చంగల్రాయ మిట్ట ,కట్టమంచి, సి కె పల్లి, ఎస్టేట్ ప్రజలకు చాలా ఇబ్బందిగా తయారైందని, రాత్రుల్లో ద్విచక్ర వాహనాల్లో వెళ్లే వాహనదారులు మిట్ట గుంతల్లోయాక్సిడెంట్లు అయి గాయాల పాలైన రోజులు ఉన్నాయని, గర్భిణీ స్త్రీలు, అనారోగ్యంతో బాధపడుతున్న పేషెంట్లను ఆ దారిలో తీసుకెళ్లాలన్నా రావాలన్న చాలా ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని అనేక దఫాలుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటివరకు కూడా ఎలాంటి చర్యలకు నోచుకోకపోవడం దురదృష్టకరమన్నారు ప్రజలకు వేరే గత్యంతరం లేక ఈరోజు ఆందోళన రాస్తారోకో చేయవలసి వచ్చిందని తెలిపారు .అయినా కూడా ఎస్సీ ఎస్టీ బీసీల మైనార్టీల పట్ల ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఎలాంటిదో అర్థమవుతుందని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని కట్టమంచి నుండి సాంబయ్య కండిగ వరకుకొత్త రోడ్డు నిర్మాణం పనులు చేపట్టి కట్టమించి, చంగల్రాయ మిట్ట, సికేపల్లి ,ఎస్టేట్ వెళ్లే ప్రజలకు న్యాయం చేయా లని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బహుజనుల ఐక్యవేదిక దళిత నాయకులు దీన కుమార్, భార్గవ్, జాఫర్ , సురేంద్ర నాయుడు,కట్టమంచి డెవలప్మెంట్ కమిటీ నాయకులు అరుణాచలం, ఏకాంబరం, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్‌రావు,రవి ,మధు, సురేంద్ర నాయుడు ,కిరణ్ ,హరి ,అశోక్ ,వేలన్, దుర్గాప్రసాద్, నవీన్, శివకు మార్ ,మునిరత్నం, గోపి, రాము, సాయి, రఘుపతి, అనురాధ, జ్యోతి, దళిత కుల పోరాట సమితి జిల్లా నాయకులు గోపీనాథ్, సత్యమూర్తి, మణి, పెద్ద ఎత్తున మహిళలు , యువకులు ప్రజలు పాల్గొని నిరసన తెలిపారు.

జీవో నెంబర్1 రద్దు చేయడం పట్ల సిపిఐ,సిపిఎం హర్షం

విశాలాంధ్ర -చిత్తూరు : జి. ఓ.నెంబర్ 1ని హైకోర్టు రద్దు చేయడంతో సిపిఐ నగర కార్యదర్శి వి .సి. గోపీనాథ్ ఆధ్వర్యంలో చిత్తూరు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద టపాయి కులు కాల్చి, మిఠాయిలు పంచి సిపిఐ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో సభలు, సమా వేశాలు, రోడ్ షోలు, బహిరంగ సభ లు పెట్టకూడదని ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా , రైతు,కార్మిక, ఉద్యోగ ,ఉపాధ్యాయ, విద్యార్థి,యువత, మహిళ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజల్లోకి ప్రతిపక్ష పార్టీలు తీసుకెళ్లకూడదనే దుర్బుద్ధితో బావ ప్రకటనకు, స్వేచ్ఛకు భంగం కల్పిస్తూ పోరాటాలను పోలీసు బలగాలు ద్వారా అణిచివేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తు జీ వో నెంబర్ 01 ని విడుదల చేసి ప్రజాస్వామ్యం పద్ధతుల్లో చేస్తున్న ఉద్యమాలను, పోరాటాలను అడ్డుకుంటున్న ప్రభుత్వాలకు నేడు హైకోర్టు ఇచ్చిన తీర్పుతో గుణపాఠం నేర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ చిత్తూరు నగర నాయకులు వి.సి.గోపీనాథ్,కే.మణి, ఏ. సత్యమూర్తి , వి.రఘు, యస్ .జయలక్ష్మి, కే.విజయ గౌరీ, ఏ.జమీలాభి, బి.కుమారి,పి. కవిత, ఎం. శివ తదితరులు పాల్గొన్నారు. హైకోర్టు తీర్పు పట్ల సిపిఎం నేత గంగరాజు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ఇది చంప పెట్టు అని అభివర్ణించారు

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండేలా చూడాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం: బడి ఈడు పిల్లలు ఇడిలో ఉండేలా చూడాలని ఎంపీడీవో మోహన మురళీ అన్నారు. శుక్రవారం ఆర్కేఎస్సార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డీవో మాట్లాడుతూ ఇంటింటికీ తిరిగి బడి ఈడు పిల్లలను విధిగా గుర్తించి బడిలో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశాలలో చేరేలా అవగాహ కల్పించాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థులను ఏ తరగతి నుంచి వచ్చారో అదే తరగతిలో చేర్పించుకోవాలని ఆదేశించారు. అలాగే వచ్చే విద్యా సంవత్స రానికి ప్రతి పాఠశాలల్లోను విద్యార్థుల సంఖ్య పెరే విధంగా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, వీటి కోసం ప్రైవేటు పాఠశాలల సిబ్బంది నిర్వహించే ప్రచారం తరహాలో ప్రభుత్వ ఉపా ధ్యాయులు కూడా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవొఆర్డీ లక్ష్మీపతి, ఏఈ నాగభూషణం, అంగన్వాడీ పర్యవేక్షకురాలు ఇందిరా, మహిళా పోలీసులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో మోహన్ మురళి.

వైద్య రంగంలో నర్సులు నిస్వార్థపరులు

విశాలాంధ్ర - పులిచెర్ల-కల్లూరు:- వైద్య రంగంలో నర్సులు నిస్వార్థపరులని ఆపద సమయంలో రోగులను కాపాడే శక్తి వారికే ఉందని కల్లూరు సర్పంచ్ ఎస్ ఏ షుకూర్, ఈ ఓ పి ఆర్ డి రాజశేఖర్ బాబు అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం నిర్వహించారు .ఈ సందర్భంగా పీహెచ్ సి లోని నర్సులను సన్మానించారు .ఈ కార్యక్రమంలో కార్యదర్శి యుగంధర్, వైద్య సిబ్బంది ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు హనుమ జయంతి

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం చల్లా వారి పల్లె శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు ఇస్కాన్ ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహిస్తారని భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలం గంగమ్మ ఆలయంలో గంగ జాతర ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకం నిర్వహించి పొంగలి నైవేద్యం సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయ దారులుగా మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులు వివరించారు.

కనుమగంగమ్మ కు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - గంగవరం: పెద్దపంజాణి మండలం పెద్దకాప్పల్లె ఆకులవారిపల్లిలో వెలసి యున్న శ్రీ. కనుమ గంగమ్మ ఆలయంలో శుక్రవారం జరిగిన నూతన విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేకం కార్యక్రమానికి మాజీ మంత్రి అమరనాథ రెడ్డి సతీమణి శ్రీమతి రేణుకా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలలో పాల్గొని అమ్మవారిని వేడుకున్నారు. అందరిని ఆ అమ్మవారు చల్లగా చూడాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆమెకు తీర్థ ప్రసాదాలను అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా కోనేటి రాయకళ్యాణం

విశాలాంధ్ర - గంగవరం: మండలోని కీలపట్ల కోనేటి రాయస్వామివారి కల్యాణం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత కోనేటి రాయస్వామి వారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపై కొలువు తీర్చి కంకణ ధారణ మాంగల్య పూజ వాస్తు హెూమం వస్త్ర సమర్పణ యజ్ఞోపవేతం దారుణ చేసి మహా మంగళహారతులను స్వామి అమ్మవార్లకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో స్వామివారి భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు.

జీవో నెంబరు-1 రద్దు ప్రజా విజయం

- టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు:తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రా రెడ్డి శుక్రవారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించడమే కాకుండా ప్రతిపక్షాల గొంతు నెక్కొందుకు రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబరు 1ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొట్టివేయడం ప్రజా విజయం అన్నారు. పలు కేసుల్లో ఏ1గా ఉన్న జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన జీవో-ని హైకోర్టు కొట్టివేసిందన్నారు. ఫ్యాక్షన్ పాలనపై ప్రజాస్వామ్యం గెలిచిందని చెప్పారు. రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేయాలని చూసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు చెంపపెట్టులాంటిందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూడటం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు గౌరవం ఇవ్వాలన్నారు. ఇకనైనా జగన్మోహన్ రెడ్డి ఫ్యాక్షన్ ఆలోచనలను మానుకుని రాష్ట్రంలోని ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడే విధంగా పాలన సాగించాలని చల్లా రామచంద్రా రెడ్డి సూచించడం జరిగింది.

హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి గుణపాఠం: టిడిపి

విశాలాంధ్ర- చిత్తూరు : రాష్ట్ర హైకోర్టు జీవో నెంబర్ -1ని కొట్టి వేయడం రాక్షస పాలన పైన, రాజారెడ్డి రాజ్యాంగం పైన భారత రాజ్యాంగం సాధించిన విజయంని టిడిపి నేతలు మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాజీ మేయర్ హేమలత తదితరులు తెలిపారు. శుక్రవారం జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు గొంతునొక్కి, ప్రజలు మాట్లాడేటటువంటి స్వేచ్ఛని హరించేటువంటి జీవో రాజ్యాంగ వ్యతిరేకమని ,చేల్ల నేరదని ,న్యాయ నిపుణులు, చెప్పినప్పటికీ కూడా ప్రజల్ని కట్టు బానిసలుగా చేయాలని! ప్రజలను నోరు ఎత్తకుండా చేసి పరిపాలన సాగించాలన్న! జగన్మోహన్ రెడ్డి యొక్క కుట్రని న్యాయస్థానాలు ఎండ గట్టిందన్నారు.. ఇప్పటికే న్యాయ స్థానాలు జగన్ సర్కార్ ను 411 సార్లు , తప్పు పట్టి, చీవాట్లు పెట్టిందని. సీనియర్ ఐఏఎస్ అధికారులకు జైలు శిక్షలు కూడా విధించడం జగన్ కు అవమానకరమన్నారు.జీవో నెంబర్-1,పోలీస్ యాక్ట్ 30 కి విరుద్ధమని, ఇది ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని ,ఇది భారతదేశంలో ఏ రాష్ట్రము విడుదల చేయని జి .ఓ అని , ప్రజాస్వామ్యవాదులు, ప్రజాసంఘాలు,చాటి నప్పటికి.. మూరు?డైన జగన్మోహన్ రెడ్డి మొండి పట్టుతో విడుదల చేసిన ఈ జి .ఓ ని కొట్టివేయడంతో పోలీసులు నమోదు చేసిన కేసుల్ని తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు . ఈ విలేకరుల సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర కుమార్ ,టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ , పార్టీ ఉపాధ్యక్షుడు కాజుర్ బాలాజీ ,కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, చిత్తూరు నగర కమిటీ ప్రధాన కార్యదర్శి దుర్గా చౌదరి, పార్లమెంట్ మైనారిటీ ప్రెసిడెంట్ ఫిరోజ్, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధుల వెంకటేష్ యాదవ్ ,మాజీ డిప్యూటీ మేయర్ సుబ్రీ,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రాణి అమ్మ, నియోజకవర్గ యువత అధ్యక్షులు యువరాజ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

గంగ జాతరకు భారీ బందోబస్తు

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు నగరంలో ఈ నెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరగబోయే చిత్తూరు గంగమ్మ జాతరకు పోలీస్ సిబ్బంది తో పాటు, అదనపు బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చిత్తూరు పట్టణ డి.ఎస్పీ కె.శ్రీనివాస మూర్తి తెలిపారు.శుక్రవారం చిత్తూరు గంగమ్మ జాతరకు ఉత్సవ కమిటీ సభ్యులు మరియు ఇతర శాఖాదికారులతో చిత్తూరు పోలీస్ గెస్ట్ హౌస్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రత్యేక సమావేశం నిర్వహించారు నిర్వహించారు. ఈ సందర్భముగా డి.ఎస్పీ మాట్లాడుతూ జాతరకు పోలీస్ సిబ్బంది తో పాటు, అదనపు బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసామని మరియు ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నియంత్రణలో బాగంగా జాతర నిర్వహించే ప్రదేశాలలో ట్రాఫిక్ మళ్లింపు చేసామని తెలిపారు. నిర్దేశిత పార్కింగ్ ప్రాంతాలలోనే వాహనాలను పార్కింగ్ చేసి పోలీసు వారికి, భక్తులకు సహకరించాలని, పిక్ పాకెటింగ్, ఆకతాయిల వెకిలి చేష్టల నివారణకు నిష్ణాతులైన క్రైమ్ సిబ్బందితో ప్రత్యేక క్రైమ్ బృందాలు ఏర్పాటు. పిల్లలు మరియు వృద్ధుల రక్షణార్థం పేరెంట్ టాగింగ్ సిస్టం ను అందుబాటులోకి తెస్తున్నామని దీని వలన ఎవరైనా తప్పిపోయిన పిల్లలు లేదా వృద్ధులను సులభంగా కనిపెట్టొచ్చని తెలిపారు. జాతర ప్రదేశాలలో మైకులు అమర్చి మైకులను చిత్తూరు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసందానించి నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ సభ్యులు అధికారులు పాల్గొన్నారు

మన్యం వీరుడు, స్వతంత్ర సమరయోధులు శ్రీ అల్లూరి సీతారామరాజు విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

విశాలాంధ్ర - పుంగనూరు: పుంగనూరు - పలమనేరు బైపాస్ రోడ్డు (గుడిసి బండ కనుమ గంగమ్మ దేవస్థానం) సర్కిల్ వద్ద ఉన్న స్థలం నందు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో క్షత్రియులు అందరు కలసి నేడు ఉదయం 7:30 నిమిషాలకు శుభముహూర్తం నందు క్షత్రియ పెద్దలు గౌరవ అధ్యక్షులు భక్తవత్సల రాజు,చౌడేపల్లి జెడ్పిటిసి దామోదర్ రాజు,వెంకట్రమణ రాజు,రామకృష్ణమ రాజు, రిటైర్డ్ ఎమ్మార్వో రెడ్డెప్ప రాజుల ఆధ్వర్యంలో పంచాయతీ సర్పంచ్ లు, గ్రామ ప్రజల సహకారం తో విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజు క్షత్రియ పెద్దలు మాట్లాడుతూ పుంగనూరు - పలమనేరు జాతీయ రహదారి కనుమ గంగమ్మ సర్కిల్ నందు స్వతంత్ర సమరయోధులు శ్రీ అల్లూరి సీతారామరాజు విగ్రహ ఏర్పాటు కు సహకరించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి క్షత్రియులు అందరి తరవున కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామని,చిత్తూరు జిల్లా పుంగనూరు నందు స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ అల్లూరి సీతారామరాజు జ్ఞాపకాలను చిహ్నంగా విగ్రహం ఏర్పాటు చేయడం ప్రజలందరు గర్వించదగ్గ విషయమని, కుళ మతాలకు అతీతంగా ఈ విగ్రహ ఏర్పాటుకు రాజు క్షత్రియ సభ్యులతో పాటు నాయకులు, గుడిసిబండ,కుమార నత్తం పంచాయతీల గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు అందరు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అలాగే ఇక్కడ కనుమ గంగమ్మ దేవస్థానం గుర్తుగా కనుమ గంగమ్మ సర్కిల్ పేరు తో త్వరలోనే అల్లూరి విగ్రహం ఏర్పటు చేయడం వా జరుగుతుందని అన్నారు. విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమంలో గుడిసెబండ కన్వీనర్ హేమాద్రి, కుమార నత్తం వైఎస్సార్ సిపి నాయకులు ప్రసాద్, గ్రామస్తులు మునివెంకట్రామణ, భాస్కర్,ప్రశాంత్ రెడ్డి, గంగప్ప, శ్రీ మంజునాథ్, విజయ్ కుమార్, సుబ్రహ్మణ్యం, మధు, నరేష్, హేమంత్,ప్రభాకర్,శ్రీనివాసులు రాజు,ఎక్స్ కౌన్సిలర్ లక్ష్మణ్ రాజు,చంద్ర శేఖర్ రాజు,ఈశ్వర్ రాజు, మణి రాజు,కార్యదర్శి లక్ష్మణ రాజు,శ్రీధర్ రాజు,రిపోర్టర్ సతీష్ రాజు,పట్టాభి రామ రాజు, కోశాధికారి సుబ్రహ్మణ్యం రాజు,సతీష్ రాజు, రామచంద్రా రాజు, మురళి, మల్లికార్జున రాజు,భార్గవ్, వేణు, బాలగుర్రాప్పల్లె నవీన్ రాజు, మంజు,శివ,నాగ, రెడ్డిశ్వర్,శ్రవణ్, హర్షవర్ధన్, రామచంద్రా రాజు,మురళి రాజు,భాస్కర్ రాజు, జ్యోతి రాజు,శ్రీనివాస రాజు,శేషమ రాజు,నారాయణ రాజు,విశ్వాస్, అమర్నాథ్,ప్రభు,మల్లి కార్జున, మొదలగువారు పాల్గొన్నారు.

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ముగిసిన వసంతోత్సవాలు

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన వసంతోత్సవాలు శుక్రవారం ముగిశాయి.చివరి రోజు మధ్యాహ్నం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి, శ్రీ సీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి, శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణస్వామివారి ఉత్సవమూర్తులను వేంచేపుగా తీసుకొచ్చి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం ఊంజల్ సేవ, వీధి ఉత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గురుమూర్తి, సూపరింటెండెంట్లు చెంగల్రాయులు, వెంకటస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ రెడ్డి, ధన శేఖర్, ఆలయ అర్చకులు బాలాజి రంగాచార్యులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఏనుగుల దాడిలో మృతులకు నష్టపరిహారం

విశాలాంధ్ర- చిత్తూరు: కుప్పం లో ఏనుగుల దాడి లో చనిపోయిన వారి కుటుంబాలకు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నష్ట పరిహారం ప్రకటించారు వెంటనే ఒక్కో కుటుంభానికి 10 లక్షల రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలని మంత్రి ఆదేశించారు.తక్షణమే ఐదు లక్షలు చెల్లించి మిగతా మొత్తాన్ని త్వరితగతిన పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు, ఏనుగుల దాడిలో మృతిచెందితే సాధారణంగా 5 లక్షల రూపాయలు పరిహారం చెల్లిస్తుండగా, ఈ ఘటనలో మృతులకు 10 లక్షల చొప్పున చెల్లించాలని మంత్రి అందే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. శనివారం నాడు బాధిత కుటుంబాలకు ముందుగా 5 లక్షల రూపాయల పంపిణీ చేసి తర్వాత మిగిలిన 5 లక్షల రూపాయల పంపిణీ కి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అటవీ సరిహద్దు ప్రాంతాల్లోనే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు .

కుప్పగణనాధుని సేవలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర - తిరుపతి : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి వెంకటేష్ నాయక్ కుటుంబ సభ్యులతో శుక్రవారం కాణిపాకం విచ్చేశారు. వారిని ఆలయ ఏఈఓ రవీంద్ర బాబు స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనం తరం వేద పండితులచే ఆశీర్వచనం, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు శ్రీధర్ బాబు, కోదండపాణి,ఇన్స్పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ కార్యకర్త మృతికి సంతాపం

విశాలాంధ్ర - గంగవరం:మండలంలోని అలకుప్పం గ్రామానికి చెందిన తెలుగుదేశం కార్యకర్త సుబ్రహ్మణ్యం మృతికి మాజీ మంత్రి అమరనాధ్ రెడ్డి గ్రామం చేరుకొని కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడి 5 మంది అరెస్ట్

విశాలాంధ్ర - పెద్దపంజాణి : జంగాలపల్లె సమీపంలోని చెరువులో రహస్యంగా పైకాట ఆడుతున్న వారిని పోలీస్ సిబ్బంది పట్టుకున్నట్లు పెద్దపంజాణి ఎస్సై శ్రీనివాసులు తెలిపారు శుక్రవారం సాయంత్రం ముందస్తు అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి పేకాట శిబిరంపై దాడి చేయగా ఐదు మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 6500 నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు వీరిని రిమాండ్ నిమిత్తం పుంగనూరు కోర్టుకు హాజరు పరిచినట్లు పేర్కొన్నారు.

చీకటి జీవోలతో నేరాల్ని కప్పిపుచ్చుకునే కుట్ర

నవరత్నాలు నవ మోసాలయ్యాయి

జీవో నెం.1 ను హైకోర్టు కొట్టేయడం పై స్పందించిన మాజీ మంత్రి అమర్

పలమనేరు - విశాలాంధ్ర: దోపిడీలు,మోసాలు, నేరాల్ని కప్పిపుచ్చుకునేందుకే జగన్మోహన్ రెడ్డి చీకటి జీవోల కుట్రకు తెర లేపారని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.1 ను హైకోర్టు కొట్టి వేయడాన్ని ఆయన స్వాగతించారు. అందులో భాగంగా స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రోడ్ షోలు, సభల ద్వారా పెంచిన పన్నులు, చార్జీలు,దోపిడీలు, మోసాలు బయటపడతాయని భయంతో జీవో నెం.1 జగన్ రెడ్డి తీసుకొచ్చారన్నారు.ల్యాండ్,సాండ్, వైన్, మైన్, డ్రగ్స్, రెడ్ శాండిల్లలో లక్షల కోట్లు కొల్లగొడుతున్నారని నవరత్నాలు కాస్త నవ మోసాలుగా మారిపోయాయి అన్నారు.చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు అని భావించిన ప్రజలు ఆయన రోడ్ షోలకు స్వచ్ఛందంగా తండోపతండాలుగా తరలి వస్తుంటే జగన్ రెడ్డి బలవంతపు సభలు వెలవెలబోతున్నాయన్నారు.చంద్రబాబు,లోకేష్, పవన్ కళ్యాణ్, రోడ్ షోలకు పూర్తి బందోబస్తు కల్పించాల్సిన బాధ్యత చట్ట ప్రకారం జగన్ రెడ్డి ప్రభుత్వం పై ఉందన్నారు.జగన్ రెడ్డి పాదయాత్రలో 8 మంది మరణించినా పాదయాత్రను నాడు చంద్రబాబు ప్రభుత్వం నిలుపుదల చేస్తూ అక్రమ జీవోలు జారీ చేయలేదని, జగన్ రెడ్డి జీవో నెం.1 ను జారీ చేశారంటే ప్రజాస్వామ్యం పైన, ప్రజల పైన నమ్మకం లేదని రుజువుతున్నదన్నారు.అధికారంలోకి వచ్చిన తొలి సంవ త్సరమే పత్రికలు చానల్లో సోషల్ మీడియా పై విషం చిమ్ముతూ జీవో నెం.2430 ను తెచ్చి ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వద్ద మొట్టికాయలు తిన్నా జగన్ రెడ్డికి సిగ్గు రాలేదన్నారు.ఇప్పటివరకు జగన్ రెడ్డి వరదాలు భారీకేడ్లు ఇనుప కడ్డీలు పోలీసుల వలయం మధ్య దాక్కుంటున్నాడనుకున్నామని అయితే ఇంకా బరితెగించి జీవోల చాటున దాక్కుంటుండడం చూస్తుంటే ఓటమి భయం తారాస్థాయికి చేరిందని పిస్తోందన్నారు.బుద్ధి చెప్పిన వాడే గడ్డి తిన్నాడనే సామెతల జగన్ రెడ్డి తీరు కనిపిస్తోందని సభలు, ర్యాలీలు పెట్టకూడదంటూ జిఓ ఇచ్చిన వెంటనే రాజమండ్రిలో పెద్ద ఎత్తున ర్యాలీలు,సభలు ఏర్పాటు చేయడం నియంత విధానానికి నిలువుటద్దం పట్టిందని పేర్కొన్నారు.ప్రతిపక్షాలపై నిర్బంధాలు, అరెస్టులు, అక్రమ కేసులతో పాటు పాదయాత్రలు ర్యాలీలపై నిషేధాలు విధిస్తూ నియంతల్లా ప్రవర్తిస్తున్న పాలకులకు ప్రజలే అంతిమ తీర్పునిచ్చి ఇంటికి సాగనంపుతారన్నారు.

ప్రజా చార్జ్ షీట్ నిర్వహించిన బీజేపీ నేతలు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : గంగాధర నెల్లూరు మండలం బస్టాప్ కూడలి లో బీజేపీ మండల అధ్యక్షుడు మురళి ఆధ్వర్యంలో ప్రజా చార్జ్ షీట్ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా సమస్యల పై తహసిల్దారు, గంగాధరనెల్లూరు పోలీస్ స్టేషన్లో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ రాజేంద్రన్ ,జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు ఇడగట్టి సుధాకర్ ,మండల ప్రధాన కార్యదర్శి నారాయణ మూర్తి , మండల ఇంచార్జ్ సుబ్రహ్మణ్య రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కృష్ణమూర్తి రెడ్డి సీనియర్ నేత గోవింద్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గుణశేఖర్ రెడ్డి, ఎస్సీ మోర్చా నేత శివయ్య, ఓబిసి మండల నేతలు ఆనంద్ బాబు , మండల బిజెపి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని తూగుద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని దివ్య అన్నారు శుక్రవారం నాడు మండలంలోని ఆవులకండిగా ఇందిరానగర్ గ్రామాల్లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అకాల వర్షాలతో గ్రామాల్లో మురుగునీరు నిల్వ ఉండడంతో వాటి నుంచి దోమలు పుట్టే ప్రమాదం ఉందని అందువల్ల ప్రజలు కూడా ఎక్కడ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు ఈ దోమలు కుట్టడం వల్ల డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని కాబట్టి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు దోమతెరలు కిటికీలకు మెస్సలు వేపాకు పొగ వేయడం ప్రతిరోజు పాత్రల్లో నీళ్లు లేకుండా కడిగి ఎండలో ఆరబెట్టడం నీటి తొట్టెలు శుభ్రంగా ఉంచుకోవడం ప్రజలు పరిశుభ్రతను పాటించడం తరచూ చేతుల కడుక్కోవడం వేడి నీరు త్రాగటం వంటివి పాటిస్తే సీజనల్ వ్యాధులు రాకుండా మనమల్ని మనం కాపాడుకోవచ్చని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యాధికారి రాజేంద్రప్రసాద్ క్రాంతి ఆరోగ్య కార్యకర్త ప్రమీలమ్మ భారతి ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కుల మతాలకు అతీతంగా జగనన్న సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

విశాలాంధ్ర - తిరుపతి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని పూతలపట్టు ఎమ్మెల్యే ఎం.ఎస్ .బాబు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఐరాల మండలం పొలకల సచివాలయం 2 పరిధిలోని బెల్లం గోవిందు పల్లి, పి. కట్ట కింద పల్లి, పి యల్లంపల్లి , ఎస్టి కాలనీ, గొల్లపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుంచి అందున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. లేని వారికి సంక్షేమ పథకాలు అందించడమే వైఎస్ఆర్సిపి ధ్యేయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాసమూర్తి, సీఐ ఆశీర్వాదం, ఎంపీపీ మోహన్, వైస్ ఎంపీపీ రోజా ప్రభాకర్ రెడ్డి,ఎంపీడీవో నిర్మల దేవి, తాహసిల్దార్ సుశీల, ఎంఈఓ వేణుగోపాల్ రెడ్డి, ఏ.పి.యం. ప్రభాకర్ రెడ్డి, సచివాలయ ఈవో కుసుమకుమారి, మండల కన్వీనర్ బుజ్జి రెడ్డి, కాణిపాకం ఆలయ చైర్మన్ ఏ మోహన్ రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ ప్రతాపరెడ్డి, వైయస్ఆర్ సీపీ నాయకులు చిగరపల్లి గణేష్ రెడ్డి, వినయ్ రెడ్డి,ఎంపీటీసీలు లతా రాజేష్ రెడ్డి, సాగర్ రెడ్డి, టెరీన్ రెడ్డి, సచివాలయ కన్వీనర్లు భాస్కరరావు, సురేందర్ రెడ్డి, వేణుగోపాల్ నాయుడు, నూతన ప్రసాద్ , మనీ,ధనంజయ,రెడ్డప్ప, మోహన్, బుల్లెట్ రాము, బ్రహ్మ తేజ, ఢిల్లీ ప్రతాప్ సచివాలయ సిబ్బంది మరియు గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం - కేసు నమోదు

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండలంలోని మాదనపల్లె పంచాయతీ పరిధిలోని చింతపల్లి కి చెందిన మైనర్ బాలిక 10 వ తేదీ అదృశ్యం అయ్యింది అప్పటినుండి కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికిన జాడ తెలియకపోవడంతో శుక్రవారం బాలిక తండ్రి పెద్దపంజాణి పోలీస్ స్టేషన్లో పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అన్నదమ్ముల మధ్య ఘర్షణ అన్న మృతి

- ఆస్తి తగాదాలే కారణం

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: సొంత అన్నదమ్ముల కుటుంబాల నడుమ ఆస్తి తగాదా చిచ్చు రేగడంతో చెలరేగిన ఘర్షణలో అన్న మృతి చెందిన సంఘటన బంగారుపాళ్యం మండలంలోని బండ్ల దొడ్డి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది .ఈ ఘటనకు చెందిన వివరాలు ఇలా ఉన్నాయి బండ్ల దొడ్డి గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం(64)తన తమ్ముడు మొగిలప్పకు ఆస్తి వివాదాలు ఉన్నాయి గత 15 ఏళ్లుగా ఈ వివాదం కోర్టులో కొనసాగుతోంది ఈ నేపథ్యంలో శుక్రవారం గ్రామంలో ఇరువురి నడుమ ఘర్షణ నెలకొంది. ఈ ఘర్షణలో సుబ్రహ్మణ్యం తలకు గాయం కావడంతో హుటాహుటిన ఆయన కుటుంబీకులు బంగారుపాలెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చిత్తూర్ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు అక్కడ చికిత్స పొందుతూ సుబ్రహ్మణ్యం మృతి చెందాడు. బంగారుపాలెం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పద్మావతిపురం స్మశాన వాటికను కాపాడండి

అక్రమంగా గురికాబడిన స్మశాన స్థలంను సిపిఐ ఆధ్వర్యంలో పేదలకు పంచుతాం
- జల్లా విశ్వనాథ్ సిపిఐ నగర కార్యదర్శి.

విశాలాంధ్ర-తిరుపతి : అక్రమంగా గురికాబడిన పద్మావతి పురం స్మశాన వాటికను కాపాడాలని లేకుంటే గూడు లేని పేదలకు పంచుతామని సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ హెచ్చ రించారు. శుక్రవారం పద్మావతి పురం సిపిఐ శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ మాట్లాడుతూ పద్మావతి పురం పంచాయతీ, ప్రగతి నగర్, గరిడాద్రి నగర్, కోరమేని గుంట ప్రాంతంలో నివాసమున్న వారందరూ ఆ ప్రాంతంలో చనిపోయిన వారికి పద్మావతి పురం స్మశాన వాటిక మాత్రమే ఎంతో ఉపయోగంలో ఉన్నది. అలాంటి స్మశాన వాటికను అధికార పార్టీ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని కోట్ల రూపాయలు విలువ చేసే స్మశాన స్థలాన్ని ఆక్రమునకు గురి చేయడం దుర్మార్గం అన్నారు. రోడ్ల విస్తరణ పేరుతో పద్మావతి పురం ప్రాం తంలో 11 ఇల్లు తొలగిస్తే 30 ప్లాట్ లకు పైగా స్మశాన వాటికను సదరం చేసి అధికార పార్టీ నాయకులు పంచుకోవడం జరుగుతుందని వాపో యారు. ఈ సమస్యపై రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారు నిమ్మ కనీరుత్తినట్లు వ్యవహరిస్తున్నారని తెలపారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో పద్మావతి పురంలో నివాసం ఉన్న పేద ప్రజలతో శనివారం సీపీఐ ఆధ్వర్యం లో ఎర్రజెండాలు నాటి ఆ స్థలంలో గుడిసెలు వేయించడం జరుగుతుందని తెలిపారు. గూడు లేని పేద ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనీ సొంత ఇంటి సాధన కోసం పోరాటం చేయాలనీ వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు ఎన్ డి రవి, కె.పద్మనాభరెడ్డి , ఎన్ శివ, ఎం. రామకృష్ణ, పి కృష్ణ, మునీశ్వర్ ,నాగరాజు, కోటయ్య,సంధ్యా,పి లక్ష్మి, సుబ్బరాయుడు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అడ్డు తొలగించాలని కుట్ర...

విశాలాంధ్ర-తిరుపతి : 35 డివిజన్ కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ... తిరుపతి పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడు జగన్ పార్టీ నాలుగు సంవత్సరాల కాలంలో ప్రతిపక్ష నాయకుడిని అడ్డు తొలగిం చుకో జవాలని కుట్ర జరుగుతోంది దీనికి నిదర్శనం మొన్న చంద్రబాబు సభలో బ్లాక్ కమాండోలకి గాయాలు కావడం నిన్న చంద్రబాబు గారి కాన్వాయ్‌లో అనుమతి లేని వాహనాలు దాదాపు 15 కిలోమీటర్లు వెళ్ల దానికి భద్రత లోపమే కారణం దీనికి నైతిక బాధ్యత వహిస్తూ హొం మంత్రి వెంటనే రాజీ నామా చేయాలి. చంద్రబాబు గారు మరియు లోకేష్ బాబు గారు చేస్తున్న యాత్రలు ప్రజలు విశేష స్పందన ఒకవైపు వైసీపీ అధికార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని సభలకు ప్రజలను తీసుకువచ్చిన ప్రజలు తిరిగి వెళ్లిపోవడం చూసి తట్టుకోలేక ప్రెస్టేషన్లో ఇలాంటి కార్యక్ర మాలు చేస్తున్నారని వారు తీవ్రంగా వ్యతిరేకించారు ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న జగన్ పార్టీ తొందరలోనే ఇంటికి పోవడం తథ్యమని 2024లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్ని శక్తులు ఒక్కటైన ఆపలేరని వారు తీయమ వ్యక్తం చేశారు వైసిపి చేస్తున్న కుట్రలను తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భయపడరని వారు తెలియజే శారు కోర్టులు కూడా వీళ్ళు చేస్తున్న కుట్రలను సమర్థించడం లేదని దానికి నిదర్శ నమే జగన్ పార్టీ ఇచ్చిన ఏ వన్ జీవోను కొట్టివేయడం శుభ సూచకమని వారు ఆశ భావాన్ని వ్యక్తం చేశారు ఇప్పటికైనా జగన్ పార్టీ బుద్ధి తెచ్చుకుని నాలుగు మంచి పనులు చేసి ప్రజల మన్ననలను సూరగుణాలని విజ్ఞప్తి చేశారు లేని పక్షంలో ప్రజలు జగన్ పార్టీని బంగాళాఖాతంలో కలిపేయడం తథ్యమని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మునిశేఖర్ రాయల్. శంకర్. సుబ్బు యాదవ్. ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

జీవిత బీమా... మానవ మనుగడకు సోపానం

విశాలాంధ్ర-తొట్టంబేడు: ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకాలు స్వయం సహాయ సంఘాల సభ్యుల కు ఎంతో ఉపయోగకరమని ఆర్ ఎం ఆఫీసు ప్రతినిధి రాజశేఖర్ అన్నారు. తొట్టంబేడు మండల సమైక్య కార్యాలయంలో శుక్రవారం స్వయం సహాయక సంఘం సభ్యులకు ఆర్థిక పరమైన లావాదేవీలపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుపేదలకు బీమా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన పాలసీ ఏడాది మాత్రమే ఉంటుందన్నారు.. అందు వలన సభ్యులు ప్రతి ఏడాది రూ.436 చెల్లించాల్సి ఉంటుందన్నారు. పాలసీ తీసుకున్న వారు ఏ కారణం చేతనైనా మరణిస్తే.. ఆ కుటుంబ సభ్యులకు లేదా నామినీకి రూ.2 లక్షల అందజేస్తారన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి సోషల్ సెక్యూ రిటీ పథకం అందుబాటులో తక్కువ ఆదాయం కలిగిన వారు ఈ పాలసీ తీసుకోవచ్చునని ఆయన చెప్పారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకంలో చేరాలని భావించే వారు 18 నుంచి 50 ఏళ్ల మధ్య వయసు కలిగి ఉండాలన్నారు. పీఎంఎస్ బీవైకి కేవలం రూ.20 చెల్లిస్తే చాలన్నారు. బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డు ఖచ్చితంగా కలిగి ఉండా లని ఆయన తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తొట్టంబేడు బ్రాంచ్ సప్త గిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ దినేష్, నూతన మేనేజర్ ప్రతాప్, స్వయం సహాయ సంఘాల సభ్యులు ఏరియా కోఆర్డినేటర్ డాక్టర్ డాంగే యాదవ్, ఏపీఎం గురుమూర్తి, డైరీ ఏపీఎం దుర్వాసులు నాయుడు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సైనిక్,నవోదయ ప్రవేశ పరీక్షకై విశ్వంలో ఉచిత అవగాహన సదస్సు

విశాలాంధ్ర -తిరుపతి : స్థానిక వరదరాజనగర్ లోని విశ్వం టాలెంట్ స్కూల్‌లో ఆదివారము (14/05/2023) ఉదయం 9:00 గం లకు సైనిక్, నవోదయ,మిలటరీ స్కూల్స్ లో 2024 విద్యా సంవత్సరంలో జాతీయ స్థాయిలో జరగబోవు ప్రవేశ పరీక్షకు సంబంధించి ఉచిత అవగ హన సదస్సు నిర్వాహించబడునని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు,విశ్వం విద్యా సంస్థల అధినేత డా౹౹ ఎన్.విశ్వ నాథ్ రెడ్డి తెలియచేశారు . ఈ అవగాహన సదస్సుకు 4వ తరగతి నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తలిదండ్రులు పాల్గొని ఈ పోటీ పరక్ష వివరాలు, వారి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలుపుతూ పరీక్షలో సీట్లు పొందడానికి మెలుకువలను పద్ధతులను తెలుపబడునని తెలిపారు .మరిన్ని వివరాలకు 9399976999 / 8688888802 నెంబరులకు సంప్రదించ వచ్చునని తెలిపారు.

మహిళా సంఘాలచే బ్యాంక్ మేనేజరుకు సన్మానం

విశాలాంధ్ర-తొట్టంబేడు: బదిలీపై వెళ్లిన తొట్టంబేడు సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజరు దినేష్‌ను శుక్రవారం మహిళా సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఏరియా కోఆర్డినేటర్ డాక్టర్ డాంగే యాధవ్, మండల సమైక్య అధ్యక్షురాలు సునీత ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం జరి గింది. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన మేనేజర్ ప్రతాప్ కు స్వాగతం పలికారు. దుశ్శా లువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీఎం గురు మూర్తి, మహిళా సమైక్య నాయకురాలు అమరావతి, మునెమ్మ, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు, మహిళలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్‌కు సర్వం సిద్ధం

ఈ నెల 14 వతేదీన టోర్నమెంట్ ప్రారంభం - 1000 టీములతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ
- ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి గ్రామీణ మండలంలోని తుమ్మలగుంట వేదికగా వైఎస్ఆర్ గ్రామీణ మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు సర్వం సిద్ధమైంది. ఈమేరకు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి క్రీడా మైదానంలో జరిగే ఏర్పాట్లును శుక్రవారం పరిశీలించారు.ఈ నెల 14న జరిగే టోర్నమెంట్ ప్రారంభానికి పోటీల్లో పాల్గొనే ప్రతి ఒక్క క్రీడాకారుడు హాజరు కావాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లో ఆయా డివిజన్ పార్టీ అధ్యక్షులు, స్థానిక ప్రజా ప్రతినిధులు క్రీడాకారులను తీసుకు వచ్చే బాధ్యత తీసుకోవాలని సూచించారు.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తుమ్మలగుంట సమీపంలో ఏర్పాటు చేసిన అతిపెద్ద క్రీడామైదానంలో ఏక కాలంలో 16 టీములు వేర్వేరుగా ఆడే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు ఎమ్మెల్యే చెవిరెడ్డి స్పష్టం చేశారు.ఒక్కొక్క గ్రౌండ్ లో రోజుకు నాలుగు మ్యాచ్ లు చొప్పున ఒక్క రోజుకు 75మ్యాచ్ లు ఆడేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.నిరంతరాయంగా క్రికెట్ పోటీలు నిర్వహించడానికి అతి పెద్ద ఫ్లడ్ లైట్లును కూడా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రూ.25లక్షల మేరకు నగదు బహుమతులు..టోర్నమెంట్ లో పాల్గొనే ప్రతి టీముకు 20వేలు విలువైన క్రికెట్ కిట్ , నాణ్యమైన దుస్తులు, గెలిచిన వారికి ట్రోఫీ, రూ.25లక్షల నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే చెవిరెడ్డి చెప్పారు. గత అనుభవాలను ద్రుష్టిలో పెట్టుకుని క్రికెట్ ఆడేందుకు వచ్చే క్రీడాకారులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి సుమారు వెయ్యి టీములు (15 వేల మంది క్రీడాకారులు) తో పాటు మరో 10వేల మంది పోటీలను తిలకించడానికి వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగ్గ రీతిలో పార్కింగ్ ఏర్పాట్లు కూడా చేస్తున్నామని తెలిపారు. క్రీడాకారులకు అవసరమైన వాటర్ బాటిళ్లు, ఎనర్జీ డ్రింక్, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం సరఫరా చేయనున్నట్టు తెలిపారు. ఈ మొత్తం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కష్ట పడాలన్న ఆయన ఎవ్వరికి వారికి బాధ్యతలను అప్పగించేలా కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. చివరగా టోర్నమెంట్ నిర్వహణకు ఏర్పాటు చేసిన కమిటీలకు ఏ రకమైన పనులు చేయాలి, క్రీడాకారులకు ఏ రకమైన సహాయం అందించాలన్న విషయాలపై దిశా నిర్ధేశం చేశారు.

తాతయ్యగుంట గంగమ్మకు ముక్కంటి సారె

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి నగరంలో వెలసిన తాతయ్యగుంట గంగమ్మకు శుక్రవారం శ్రీకాళహస్తీశ్వర ఆలయం తరపున సారె సమర్పించారు. తిరుపతిలో గంగజాతరను పురస్కరించుకుని సారె అందజేశారు. ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు, ఆలయ అధికారులు ఈ సారె తీసుకెళ్లారు. తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి చేతుల మీదుగా తాతయ్యగుంట గంగమ్మ తల్లికి సారె సమర్పించారు. తాతయ్యగుంట ధర్మకర్తల మండలి చైర్మన్ గోపి యాదవ్, ఆలయ అధికారులు వీరి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తిరుపతి కార్పోరేషన్ డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, పాలగిరి ప్రతాప్ రెడ్డి, ఎస్ కే బాబు, శ్రీకాళహస్తి ధర్మకర్తల మండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, లక్ష్మి, ప్రత్యేక ఆహ్వానితులు జూలకంటి సుబ్బారావు, శ్రీదేవి, చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన బిషప్ కౌన్సిల్ చైర్మన్ ప్రవీణ్

విశాలాంధ్ర -తిరుపతి : ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ మర్యాదపూర్వకంగా పీఎం పాలెం వైయస్సార్ స్టేడియం వద్ద ఏర్పాటుచేసిన హెలిపాడ్ వద్ద ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ని గురువారం కలిసి దుశ్యాలతో సత్కరించి పూల గుచ్చాన్ని బాకరించారు. ఈ సందర్భంగా వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని దళిత క్రైస్తవుల సమస్యని అసెంబ్లీలో ప్రవేశపెట్టడం ఆ బిల్లుని పాస్ చేయడమే కాకుండా సుప్రీంకోర్టులో ఉన్నటువంటి కేసులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంక్లూడ్ కావడం ఒక చరిత్ర అన్నారు. భారతదేశంలోనే ఏ ప్రభుత్వము చేయని సాహసం చేసి పాస్టర్లకి గౌరవ వేతనం ఇవ్వడం అభినందనీయమని అదే సమయంలో దాదాపు 25 వేల మంది పాస్టర్లకు గౌరవ వేతనం ఇంకా రావడం లేదని ప్రతి ఒక్కరికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.1998లో తెలుగుదేశం ప్రభుత్వం జారీ చేసిన సర్కులర్ ని తక్షణమే క్యాన్సిల్ చేయాలని కోరారు .అందులకు ముఖ్యమంత్రి స్పందిస్తూ వీటన్నింటినీ పరిష్కరించే దశగా ప్రభుత్వం స్పందిస్తుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ మాత్యులు డాక్టర్ మెరుగు నాగార్జున ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్టేడియం వద్ద ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ విగ్రహ ఆవిష్కరణకు కార్యక్రమానికి హాజరయ్యారు.

ఏఎమ్ పురం గ్రామంలో కన్నుల పండుగగా మాతమ్మ ఊరేగింపు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం అలిమేలు మంగాపురం గ్రామంలో మాతమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.ఉత్సవాలు భాగంగా మూడో రోజు శుక్రవారం మాతమ్మ అమ్మవారు ఊరేగింపు కన్నుల పండుగగా జరిగింది. మాతమ్మ దేవాలయం వద్ద ఉదయం నాలుగు గంటలకు మాతమ్మ అమ్మవారిని వివిధ పుష్పాలతో అలంకరించి బంగారు ఆభరణాలను తొడిగారు.తదనంతరం గ్రామ సర్పంచ్ శిరీష శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవ కార్య నిర్వాహక కమిటీ సభ్యులు పెద్ద గొల్ల ఢిల్లీ బాబుయాదవ్,గ్రామ పెద్ద పురుషోత్తం రెడ్డి,మాజీ సర్పంచులు మందనాగయ్య,రాధాకృష్ణ,నాగభూషణం తదితర సమక్షంలో డప్పు వాయిదాలు,టపాకాయల మోతలు, యువకుల కేరింతల నడుమ అమ్మవారి ఊరేగింపు ప్రారంభమైంది.ప్రతి వెంట భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి పులకరించిపోయారు. ఉదయం నాలుగు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఊరేగింపు కొనసాగింది. అంతకు మునుపు మధ్యాహ్నం ఒక గంటకు పోతురాజు,పరశురాం ముగ్గును మాతమ్మ భక్తులు తీర్చిదిద్దారు. మధ్యాహ్నం మూడు గంటలకు తపస్సు చెట్టు ఎక్కే కార్యక్రమం కోలాహలంగా జరిగింది.సాయంత్రం ఐదున్నర గంటలకు వనం కొరికే కార్యక్రమం నిర్వహించారు.కాగా నాల్గవ రోజు శనివారం ఉదయం 10 గంటలకు గౌరమ్మ ముగ్గు,మధ్యాహ్నం రెండు గంటలకు గౌరమ్మ మేడ,రాత్రి 7 గంటలకు గౌరమ్మ పెండ్లి తదితర కార్యక్రమాలు జరుగుతుందని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శిరీష శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు.

చేనేత కార్మికులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి: సిపిఐ

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి పట్టణంలో చేనేత వృత్తిమీద ఆధారపడి 3000 పైగా కుటుంబాలు చేనేత మగ్గాలు కూలీకి నేసుకుని జీవిస్తున్నారు గత ప్రభుత్వం సిరి కల్చర్ డిపార్ట్మెంట్ నూలు రాయితీ కింద పట్టుకు పట్టు కేజీకి 250 రూపాయలు ఒక మగ్గానికి నెలకి నాలుగు కేజీలు పట్టుకు పట్టు మొత్తం నెలకి ?1000 ఒక సంవత్సరానికి 12000 రూపాయలు ఒక మగ్గానికి సబ్సిడీ ఇచ్చేవారు ఇది ఇప్పుడు ఇవ్వడం లేదు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు చేనేత కార్మికుడు సాధారణంగా మరణించిన మహాత్మా గాంధీ బంకర భీమా కింద ఆ చేనేత కుటుంబానికి లక్ష రూపాయలు వరకు కుటుంబానికి ఇచ్చేవారు అది ఇప్పుడు ఇవ్వడం లేదు హెల్త్ కార్డు 15000 వరకు ఐసిఎస్ బ్యాంకు ద్వారా కార్డు ఇచ్చేవారు ఇది ఇప్పుడు ఇవ్వడం లేదు గతంలో పట్టుకు పట్టు కేజీకి 3800 ఉండేది మూడు సంవత్సరాల మధ్య కాలంలో పట్టు కేజీకి ?7800 నుండి 8000 దాకా రేటు పెరగడం వల్ల మాస్టర్ అవర్స్ చావుకారులు పట్టుకు పట్టు రేటు పెరిగింది అని ఒక చీరకి 500 నుండి వెయ్యి రూపాయలువరకు చేనేతకూలి తగ్గించడం జరిగింది సుమారు సంవత్సరానికి ఒక చేనేత కుటుంబం సుమారు లక్ష రూపాయలు దాకా శ్రమపడి చీరలు నేసిన కూలీ డబ్బులు కోల్పోతున్నారు కూలి ఎందుకు తగ్గించారు అని సావుకారులు అడిగితే కేంద్ర ప్రభుత్వం డి.ఎస్.టివల్ల చేనేత కూలి తగ్గిస్తున్నాము అని సావుకారులు అంటున్నారు అని చెప్తున్నారు ఇష్టంగా ఉంటే నేత వెయ్యండి లేదంటే మానుకోమని మాస్టర్ అవర్స్ చావుకారులుచెప్తున్నారు సంవత్సరానికి ఒక రకం మార్చమని చావుకారులు చెప్తున్నారు మన రకం మార్చాలి అంటే ఆ డిజైన్ ఖర్చు 25000 వరకు చేనేత కార్మికులే ఆ ఖర్చు భరించాల్సి వస్తుంది చేనేత కుటుంబ 18 గంటలు పాటు రాత్రి అనగా పగలు అనగా పిల్లలు .

బజారు వీధులలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు ప్రజల నీరాజనం

- సంజీవయ్యతోనే పేట అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి తమను ఆదరించాలని పేద ప్రజలకు అండగా జగనన్న పాలన కొనసాగుతుందని శాసనసభ్యులు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పట్టణ పరిధిలోని కచేరి వీధి సచివాలయ పరిధిలో వైసీపీ నాయకులు అలవల సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఎండను కూడా లెక్కచేయకుండా గడప గడప కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు.స్థానిక బస్టాండ్ సమీపంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నుండి ప్రారంభమైన కార్యక్రమం లో భారీ బాణసంచా వేడుకలతో గజ పూలమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ సూళ్లూరుపేట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం చరిత్రలో నిలిచిపోయేలా సుమారు కోట్ల రూపాయల వ్యయంతో ప్రధాన వీధులలో మురుగునీటి కాలువలు ఇరువైపులా విద్యుత్ స్తంభాల ఏర్పాట్లు నాణ్యత కూడిన సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణ అభివృద్ధి తో పాటు ఇంటింటా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని పేద బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా జగనన్న పాలనలో సంక్షేమ ఫలాలు చేరుతున్నాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో అడుగడుగున వ్యాపారస్తులు పూల వర్షం తో పాటు శాలువాలతో సత్కారం హారతుల తో స్వాగతం పలికారు. కారం శెట్టి శివాజీ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి, ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి ,వైస్ ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ, కాకి శ్రీరామ్మూర్తి, జెట్టి వేణు యాదవ్, అయితా శ్రీధర్, వార్డు సభ్యురాలు పముజల విజయలక్ష్మి , ప్రసాదు, జనార్ధను, మహేష్ , పూసల సంఘం నాయకులు తుపాకుల ప్రసాదు ,వైస్ చైర్ పర్సన్ పోలూరి పద్మ, నాగేంద్ర స్వామి దేవస్థానం ఆలయ చైర్మన్ సామి రెడ్డి, మున్సిపల్ ,కమిషనర్ నాగిశెట్టి నరేంద్ర కుమార్, మున్సిపల్ అధికారులు గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలుగు గంగకాలవలో పడి బాలుడు పవన్ తేజ మృతి

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు పట్టణంలో చదవాలమ్మ దేవాలయానికి సమీపంలో పోతున్న తెలుగు గంగ కాలవలో పడి బాలుడు పవన్ తేజ(4) శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందారు.వివరాలు ఇలా ఉన్నాయి.సత్యవేడు పట్టణంలోని పల్లపు వీధిలో రవికుమార్ కుటుంబం నివసిస్తోంది.చదవాలమ్మకు పూజలు చేయడానికి కుటుంబ సభ్యులు పిల్లలతో కలిసి వెళ్లారు.ఈ నేపథ్యంలో రవికుమార్ కుమారుడు పవన్ తేజ తోటి స్నేహితుడు యతిస్తో కలసి తెలుగు గంగ కాలువ వద్దకు వెళ్లారు.సరదాగా గంగానీటిలో దిగడంతో పవన్తేజతో పాటు యతిష్ కూడా నీటిలో కొట్టుకుపోయారు.అయితే అక్కడ సమీపంలో ఉన్న యువకులు కొందరు దీన్ని గమనించి గంగనీటిలో దిగి తొలత యతీషును వెలిగి తీయడంతో ప్రాణాపాయం నుంచి సురక్షితంగా బయటపడ్డారు.తదనంతరం గాలింపు చేపట్టి పవన్ తేజను వెలికి తీయడంతో కొన ఊపిరితో ఉండటంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.అయితే వైద్యం అందించిన ఫలితం లేకపోయింది.బాలుడు పవన్ తేజ మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు.బాలుడు పవన్ తేజ మృతి పట్ల పల్లపు వీధిలో విషాదఛాయలు అలుముకున్నాయి.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

సామాను శ్రీధర్ రెడ్డి దాతృత్వం

- గంగ జాతరకు రూ.2.60లక్షల విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ సంఘ సేవకులు, మానవతావాది, మనసున్న మారాజు సామాను శ్రీధర్ రెడ్డి మరోసారి తన దాతృత్వం చాటుకున్నారు. శ్రీకాళహస్తి మండలం దొమ్మర పాళెంలో జరుగుతున్న గంగజాతరకు శుక్రవారం రూ.2.60లక్షలు విరాళం అందజేశారు. ఈ విరాళం దొమ్మరపాళెం జాతర కమిటీ సభ్యులు స్వీకరించారు. దాత సామాను శ్రీధర్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా సామాను శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... సమాజ సేవే తన పరమార్థమన్నారు. దొమ్మరపాళెంలో జరిగే గంగజాతరకు ప్రతి యేటా తనవంతు సాయం చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి తాను ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నానని చెప్పారు. దైవ కార్యక్రమాలకు తనవంతు సాయం చేస్తూ భక్తి చాటుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా పేద విద్యార్థుల చదువుకు కూడా తనవంతు సాయం చేస్తున్నట్లు సామాను శ్రీధర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఎస్ఎస్ఆర్ ను గంగజాతర కమిటీ సభ్యులు సన్మానించి ఆశీర్వచనం ఇప్పించారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతో ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని వారు కోరుకున్నారు.

హైకోర్టు తీర్పు హర్షణీయం: టీడీపీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసే జీవో నంబరు:1ని రద్దు చేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ అన్నారు. వైసీపీ సర్కారు ఇచ్చిన జీవో నంబరు:1ని రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ నేతలు శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద సంబరాలు చేసుకున్నారు. అదేవిధంగా జీవో నంబరు:1 ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా విజయ కుమార్ మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల హక్కులను కాలరాస్తోందన్నారు. అందులో భాగంగానే జీవో నంబరు:1 అమల్లోకి తెచ్చిందన్నారు. వైసీపీ తెచ్చిన ఈ చీకటి జీవోను ప్రజల హక్కులను కాపాడటానికి హైకోర్టు రద్దు చేసిందని ఆయన అభిప్రాయపడ్డారు. హైకోర్టు తీర్పును తమ పార్టీ స్వాగతిస్తోందన్నారు. జగన్ సర్కారు ఇకనైనా ఇలాంటి చీకటి జీవోలు అమల్లోకి తీసుకురాకూడదని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు దశరథాచారి, కంఠా రమేష్, మిన్నల రవి, మునిరాజా యాదవ్, నెమళ్లూరు బుజ్జి,అస్మత్, ఆర్ముగం, ఢిల్లీబాబు, గాదిపాకుల గోపి, వేంకటేశ్వర చౌదరి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు జాప్యంపై అధికారులను నిలదీసిన అధికార పార్టీ ఎంపీటీసీలు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కో ఆప్షన్ మెంబర్ తో సహా 18 మందీ పాలకపక్ష సభ్యులే ఈ సమావేశంలో ప్రతిపక్ష సభ్యులు ఒక్కరంటే ఒక్కరు లేకపోయినప్పటికీ అధికార పార్టీ ఎంపీటీసీలే తాము చేసిన పనులకు పెండింగ్ బిల్లులు జాప్యం పై అధికారులను నిలదీశారు. అప్పులు, బంగారు నగలు తాకట్టు పెట్టి తెచ్చి మరీ పనులు చేస్తే ముందుగా చేసిన పనులకు బిల్లులు ఇవ్వక మాకంటే వెనక పనులు చేసిన పక్క మండలం నుండి వచ్చిన ఓ కాంట్రాక్టరుకు మొత్తం బిల్లులు ఇవ్వటం పై మతలబు ఎంటి అని నిలదీసారు. అధికారుల నిర్లక్ష్యం పై ప్రజాప్రతి నిధులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉపాధిహామీ పనులు బిల్లులపై ఎపిఓ ను ప్రజాప్రతినిధులు నిలదీసారు. తమ శాఖకు కనీస సౌకర్యాలైన నెట్ సౌకర్యం, కంప్యూటర్ లు లేవని సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులు వివరణ ఇవ్వటం జరిగింది. తమ పంచాయతీలో మరమ్మతులు కు గురైన బోర్లు లీకేజీ అయిన పైపులైన్లు మరమ్మతులు చేసిన తర్వాతనే స్వాధీనం చేసుకుంటామని తొండవాడ పంచాయతీ ప్రజాప్రతినిధి ఘంటాపథంగా తెలిపారు. మురికి కాలువ నీళ్ళు నిలిచి చెత్తాచెదారం పేరుకు పోవడంతో గ్రామస్థులు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని రాయలపురం పంచాయతీ సర్పంచ్ మండలం సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన తహసిల్దార్ శిరీష మాట్లాడుతూ ఇది ఒక్క పంచాయతీకి సంబంధించినదే కాదు ఎన్ హెచ్ ఎ ఐ అధికారుల ఆనాలోచిత నిర్ణయంతో నిర్మించిన (విస్తరణ) రహదారులు కారణంగానే ప్రతి పంచాయతీలో ఈ సమస్య ఏర్పడిందని తొందరలో జాతీయ రహదారుల అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. పెండింగ్ బిల్లులు జాప్యం పై ఎంఎల్ఏ తో మాట్లాడి తొందరలో పరిష్కరిస్తామని ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. అలాగే ఇప్పటివరకు మండలంలో చేసిన అభివృద్ధి పనులను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమేష్ బాబు, జెడ్పిటిసి చిల్లకూరు యుగంధర్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గడపగడపకి మన ప్రభుత్వం పారువల్ పంచాయతీలో ఎంపీపీ డుమ్మా

విశాలాంధ్ర - వెంకటగిరి : తిరుపతి జిల్లా వెంకటగిరి మండలం పారువోలు పంచాయతీలో వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేదరమల్లి రామ్ కుమార్ రెడ్డి గడప గడపకి మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ తమ్మిరెడ్డి తనూజ సొంత పంచాయతీ లో గడపగడపకి మన ప్రభుత్వ కార్యక్రమానికి డుమ్మా కొట్టారు. వీధి దీపాలు సైడ్ డ్రమ్స్ ఎస్సీ కాలనీకి రోడ్లు తదితర సమస్యలను నేదురుమల్లి దృష్టికి తీసుకువచ్చిన గ్రామ ప్రజలు మా పెద్ద ఆమె పపెద్దాయన ఉన్నప్పుడు ఉన్నంత ఆనందంగా ఇప్పుడు మీరు వచ్చారని అదే ఆనందం కొనసాగుతుందిని ప్రజల ప్రశంసలు పంచాయతీ పరిధిలో పెన్షన్లు డ్రైనేజీ, గ్రామంలోని పలు సమస్యలు ఎదుర్మల దృష్టికి తీసుకురావడంతో ప్రతి ఒక్క సమస్యను ఆయన అధికారులతో చర్చించి పరిష్కారం చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు ఎంపీపీ రాకపోవడం పై అంతర్యం ఏమిటో వేచి చూడాల్సిందేఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమాలు ప్రారంభం

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి కపిలతీర్థంలో గల పురాతన శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి.ఇందులో భాగంగా ఉదయం పుణ్యాహవ చనం, పంచ గవ్యప్రాసన, వాస్తు హోమం, అకల్మష ప్రాయశ్చిత్త హోమం, రక్షాబం ధనం చేపట్టారు. సాయంత్రం అగ్ని ప్రతిష్ఠ, కుంభస్థాపన, కుంభా రాధన, విశేష హోమం నిర్వహించారు. శ్రీ సూర్యకుమార్ ఆచార్యులు కంకణభట్టారుగా వ్యవహరించారు.మే 14న ఉదయం 9 నుంచి 10 గంటల మధ్య మిథున లగ్నంలో మహాసంప్రోక్షణ నిర్వహిస్తారు. ఆ తర్వాత భక్తులకు సర్వదర్శనం ప్రారంభమవుతుంది.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చకులు శ్రీ వేణుగోపాల దీక్షితులు, టీటీడీ వైఖానస ఆగమ సలహాదారులు మోహనరంగాచార్యులు, టీటీడీ బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్, డెప్యూటీ ఈవో దేవేంద్ర బాబు, ఏఈఓ పార్థసారథి,సూపరింటెండెంట్‌భూపతి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

అన్నమయ్య సంకీర్తనల్లో వేద విజ్ఞానసారం : ఆచార్య మలయ వాసిని

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల సంకీర్తనల్లో వేద విజ్ఞానసారం ఇమిడి ఉందని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ మలయవాసిని చెప్పారు.శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 615వ జయంతి ఉత్సవాలు శుక్రవారం ముగిశాయి . ఈ సందర్భంగా అన్నమాచార్య కళామందిరంలో సాహితీ సదస్సు జరిగింది.డాక్టర్ మలయ వాసిని "అన్నమయ్య - ఆధ్యాత్మికత కీర్తనలు " అనే అంశంపై ఉపన్యసించారు. ఆనాటి రాజకీయ కాలమాన పరిస్థితుల కారణంగా ప్రజల్లో అడుగంటిన భక్తిభావాన్ని చైతన్య పరిచి ఆధ్యాత్మిక సమైక్యత సాధించేందుకు శ్రీవేంకటేశ్వరస్వామివారిని కేంద్రంగా చేసుకుని అన్నమయ్య సంకీర్తనలు రచించిచారన్నారు.భక్తి సాహిత్యంలో అన్నమయ్యకు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. ఆయన సంకీర్తనల్లో నవవిధ భక్తి మార్గాలను తెలిపినట్లు చెప్పారు. ఆలయం, తీర్థాలు, భక్తుల కష్టాలు, సప్త గిరుల విశిష్టతను తన కీర్తనల ద్వారా తెలియజేశారన్నారు.రాజమండ్రి ఆంధ్రయువతి సంస్కృత కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పేరం నాయుడు "అన్నమయ్య పద కవితా ధోరణి " అనే అంశంపై ప్రసంగించారు. అన్నమయ్య అచ్చ తెలుగు పదాలతో కీర్తనలు రచించి సాహిత్యాన్ని పరిపుష్టం చేశారన్నారు. సంగీతం, సాహిత్యంతో పాటు బహు భాషా పండితుడైన అన్నమయ్య కావ్యరచనపై దృష్టిపెట్టలేదని చెప్పారు . పదకవిత్వాన్ని భక్తిపథ కవిత్వంగా మార్చి ధర్మాచార్యుడిగా ఘనత పొందారని వివరించారు. హైదరాబాద్ జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ ఆచార్య సముద్రాల రంగ రామానుజాచార్యులు "అన్నమయ్య కీర్తనలు - రామానుజాచార్యులు" అనే అంశంపై ప్రసంగించారు. నారాయణ మంత్రం అందరిదని వర్ణ లింగ వివక్ష లేకుండా అందరూ సమానమని వివరించారు.అంతకుముందు ఉదయం 8:30 గంటలకు శ్రీ కోదండ రామస్వామి వారి ఆస్థానం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు గోష్ఠి గానం నిర్వహించారు.సాయంత్రం 6 గంటలకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సరస్వతీ ప్రసాద్, రాజేష్ కుమార్ బృందం సంగీత సభ జరుగుతుంది. రాత్రి 7 గంటలకు శ్రీమతి జంధ్యాల కృష్ణకుమారి బృందం హరికథ గానం చేయనున్నారు.